
Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




సంపుటి : 01 సంచిక : 92 హైదరాబాద్ ఆదివారం 26 - 11 - 2023 పేజీలు : 08 వెల : 04

## ఎవరు ఏం చేసినా

# కేసీఆర్ గెలవడు

## రైతుబంధు పంపిణీకి అనుమతి



- బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఈసీ తీరు ఉంది
- బీజేపీ, బీఆర్ఎస్ మధ్య అనుబంధం మరోసారి తేటతెల్లమైందన్న రేవంత్ రెడ్డి
- ఎన్నికలకు ముందు రైతుబంధు పంపిణీ వల్ల రైతులకు రూ.5వేల కోట్ల నష్టమన్న టీపీసీసీ చీఫ్
- ఎన్నికల అధికారి.. కాంగ్రెస్ నేతల ఫోన్లు లిఫ్ట్ చేయడం లేదని ఆరోపణ
- రేవంత్ రెడ్డి ఆగ్రహం

తెలంగాణ వీణ, హైదరాబాద్ : మాజీ ఐఏఎస్ అధికారి ఏకే గోయల్ ఇంటి నుంచి వెయ్యి కోట్ల రూపాయల పంపిణీ జరిగిందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇంకా ఆయన నివాసంలో రూ.300 కోట్లు ఉన్నాయన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన తాము ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసినా సీఈఓ స్పందించలేదన్నారు. కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఫోన్ నుంచి సీఈఓ వికాస్ రాజ్‌కి వంద సార్లు కాల్ చేసినా ఎత్తలేదని .. గోయల్ ఇంట్లో ఏం లేదని చెప్పే ప్రయత్నం చేస్తున్నారని రేవంత్ ఆరోపించారు. రైతు బంధు నిధుల జమకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడం ద్వారా బీజేపీ, బీఆర్ఎస్ బంధం మరోసారి బయటపడిరదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్, మోడీది ఫెవికాల్ బంధం బలపడిరదని రైతుబంధు విషయంలో బీఆర్ఎస్ కు సహకరించేలా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చేలా బీజేపీనే చేసిందని ఆరోపించారు. కేంద్రంతో ఒప్పందం కుదుర్చుకుని పోలింగ్ కు 4 రోజుల ముందు రైతుబంధు డబ్బులు వేస్తున్నారని, ప్రభుత్వ సొమ్ముతో ప్రజల ఓట్లు కొనాలని బీఆర్ఎస్ చూస్తోందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ఓట్ల కొనుగోలుకు కేంద్రం పూర్తిగా సహకరిస్తోందని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే జనవరిలో రైతుబంధు వేస్తామని ఇప్పుడే రైతుబంధు వేయడం ద్వారా కౌలు రైతులు నష్టపోతారన్నారు. బీఆర్ఎస్ వేస్తున్న రైతుబంధు డబ్బులు పడ్డాయని రైతులు ప్రభావితం కావొద్దని విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ జేసీబీ, క్రేన్ పెట్టి లేపినా బీఆర్ఎస్ లేవదన్నారు. ప్రభుత్వ సొమ్ముతో ప్రజల ఓట్లు కో కేసీఆర్ భావిస్తున్నారన్నారు. పదేళ్ల పాటు సీఎం కేసీఆర్, ప్రధాని మోదీ పంచుకొని ఆస్తులు పంచుకున్నారన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకే బండి సంజయ్‌ని తొలగించి కిషన్ రెడ్డిని అధ్యక్షుడిని చేశారన్నారు. సర్వేలన్నీ కాంగ్రెస్‌కే అనుకూలంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ గెలవడం ఖాయమన్నారు. ఖానాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఇంకా ఇందిరమ్మ ఇంట్లోనే ఉంటున్నాడని రేవంత్ విమర్శిస్తున్నాడన్నారు. కాంగ్రెస్‌కి పడే ఓట్లను చీల్చడానికి బీజేపీ, బీఆర్ఎస్ వ్యూహం రచిస్తున్నాయని కేసీఆర్ పేర్కొన్నారు.కేసీఆర్ పై బీజేపీ చర్యలు తీసుకోకపోవడం వల్లే పలువురు నాయకులు కాంగ్రెస్ లో చేరారని.. అయితే వారంతా బీజేపీలో ఉంటే మంచివారు లేదంటే రావణాసురులు అన్నట్లుగా చిత్రీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకుంటామని చెబుతున్న బీజేపీ 10 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉండి కూడా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రజాదర్బార్ పెడతాడో, జనతా బార్ పెడతాడో వాళ్ళకే తెలియాలన్నారు. వైన్ షాపులు, బెల్ట్ షాపులు పెట్టి ఉద్యోగాలు ఇచ్చామని చెప్తున్న ఘనత కూడా కేసీఆర్‌కే దక్కుతుందని రేవంత్ పేర్కొన్నారు. కేసీఆర్ ఓటుకు పదివేలు పంచే ప్రయత్నం చేస్తున్నారు. రైతుబంధుకు అనుమతి తెచ్చుకున్న వాళ్ళు దళితబందు, బీసీ బందు, మైనారిటీ బందుకి అనుమతి ఎందుకు తెచ్చుకోలేదు? ఎన్నికల్లో మా పోటీ ఈడీ, ఐటీ తోనే ఉంది. కాంగ్రెస్ నేతలపై ఈడీ దాడులు, గోయల్ ఇంటిపై దాడి,

మిగతా 2లో..



## ప్రజలను రెచ్చగొట్టవద్దు

- కేసీఆర్ కు, మంత్రి కేటీఆర్‌కు కేంద్ర ఎన్నికల సంఘం నోటీసులు
- టీ వర్క్స్‌ను రాజకీయ కార్యకలాపాలకు ఉపయోగించుకున్నారని కాంగ్రెస్ నేత సూర్జేవాలా ఫిర్యాదు
- ప్రాథమిక ఎన్నికల ప్రవర్తన నియమావళిని కేటీఆర్ ఉల్లంఘించినట్లు అభిప్రాయపడిన ఈసీ
- రేపు మధ్యాహ్నం మూడు గంటల లోపు వివరణ ఇవ్వాలని నోటీసులు



తెలంగాణ వీణ, హైదరాబాద్ : సీఎం కేసీఆర్ కు కేంద్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు ఈసీఐ అడ్వైజరీ కమిటీ లేఖను సీఈవో వికాస్ రాజ్ శుక్రవారం ముఖ్యమంత్రికి పంపించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి అనుచిత వ్యాఖ్యలు సరికాదని ఈసీ తెలిపింది. ప్రజలను రెచ్చగొట్టేలా ప్రసంగించొద్దని హితవు పలికింది. దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై కత్తితో దాడి జరిగిన ఘటనపై స్పందిస్తూ బాన్సువాడ సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. 'భిన్న కులమతాలు, వర్గాల ప్రజల మధ్య వైషమ్యాలు పెంపొందించేలా

మిగతా 2లో..

## బీఆర్ ఎస్ పాలనా అంతా మోసం




- ఇక్కడ పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలకు కేసీఆర్ ప్రభుత్వమే కారణం
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి అన్న అమిత్ షా
- బీఆర్ఎస్ గెలిస్తే మజ్లిస్ వంటి మతోన్మాద శక్తులకు అవకాశం ఇచ్చినట్లేనని హెచ్చరిక
- బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చాక అసాధ్యమనుకున్న ఎన్నో పనులు చేసిందని వెల్లడి
- బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన ఘనత తమ పార్టీదే అన్న అమిత్ షా



## పైలెట్ రోహిత్ రెడ్డి ఇంట్లో ఐటీ రైడ్స్

రూ.20 లక్షల నగదు, పలు రికార్డులను స్వాధీనం

2లో..

## తెలంగాణలో బీసీలు సీఎంలు కావాలి

తనకు ఏపీ జన్మనిస్తే తెలంగాణ పునర్జన్మనిచ్చింది

తెలంగాణ రాష్ట్రానికి రుణపడి ఉంటాను : పవన్ కళ్యాణ్






## బీఆర్ఎస్ ను నిరుద్యోగులు గద్దె దింపాలి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజల ప్రభుత్వం వస్తుందని సోనియాగాంధీ ఆశపడ్డారు

- పేపర్ లీకులు జరుగుతుంటే తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతం
- 30 నిమిషాలు మాట్లాడితే మూడుసార్లు కరెంట్ పోయింది
- ప్రియంకా గాంధీ

2లో..

## నల్లచట్టాలు చేసి రైతులను మోసం చేస్తున్న మోడీ

- మోడీ ప్రభుత్వానికి కేసీఆర్ అన్ని విధాలుగా సహకరిస్తున్నారు
- నేడు దొరలకు, ప్రజలకు మధ్య యుద్ధం జరుగుతోంది
- ధరణి పోర్టల్‌తో ఎమ్మెల్యేకు భూములు అప్పగిస్తున్నారు
- మొదటి క్యాబినెట్ మీటింగ్‌లో
- ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం
- కేసీఆర్ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు







## ఎస్సీ రిజర్వేషన్లలో మరో కదలిక

సబ్ కేటగిరైజేషన్ ప్రక్రియలో భాగంగా ఓ కమిటీని త్వరగా ఏర్పాటు నరేంద్ర మోదీ ఆదేశం

# ఎవరు ఏం చేసినా కేసీఆర్ గెలవడు

మొదటిపేజీ తరువాయి..
రైతుబంధు విషయంలో మోదీ, కేసీఆర్ స్నేహం స్పష్టంగా అర్థం అవుతోందని రేవంత్ విమర్శించారు. వివేక్ బీజేపీలో ఉన్నప్పుడు ఎలాంటి చర్యలు లేవు. బీజేపీలో ఉన్నప్పుడు రాముడిగా కనిపించిన వివేక్.. కాంగ్రెస్‌లోకి రాగానే రావణసూరుడిగా మారాడు. కేసీఆర్‌ని గద్దె దించేందుకు కంకణం కట్టుకున్నాడు కాబట్టే పొంగులేటిపై దాడులతో హింసిస్తున్నారని మండిపడ్డారు.రైతుబంధు పంపిణీకి అనుమతి... బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఈసీ తీరు ఉంది: రేవంత్ రెడ్డి ఆగ్రహం కేంద్ర ఎన్నికల సంఘం తీరు అధికార పార్టీకి ప్రయోజనం కలిగించేలా ఉందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో పోలింగ్‌కు మూడు రోజుల ముందు రైతుబంధు సాయం పంపిణీకి ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చిందని, దీంతో బీఆర్ఎస్, బీజేపీ మధ్య అనుబంధం మరోసారి తేటతెల్లమైందన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఓ వీడియోను విడుదల చేశారు. నవంబర్ 15వ తేదీ లోపు రైతుబంధు సాయం పంపిణి జరిగేలా తాము గతంలోనే ఈసీని కోరామని, కానీ దానిని పరిగణనలోకి తీసుకోలేదని విమర్శించారు.బీఆర్ఎస్‌కు ప్రయోజనం చేకూర్చేలా నిన్న.. రైతుబంధు సాయం పంపిణీకి అనుమతి ఇచ్చారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు రైతుబంధు వల్ల రైతులకు రూ.5వేల కోట్ల నష్టం జరుగుతోందన్నారు. డిసెంబర్‌లో అయితే 15వేల రైతు భరోసా వచ్చేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల అధికారి వికాస్ రాజ్‌కు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడం లేదని ఆరోపించారు. అలాగే కాంగ్రెస్ నాయకుల ఇళ్లు, కార్యాయాలలోనే తనిఖీలు జరుగుతున్నాయని మండిపడ్డారు.

# ప్రజలను రెచ్చగొట్టవద్దు




మొదటిపేజీ తరువాయి..
ఈ ప్రసంగం ఉంది. ఇది ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనే' అని ఈసీఐ స్పష్టం చేసింది. ఇకపై అలాంటి రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చెయ్యొద్దని సూచించింది.మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై అక్టోబర్ 30న దాడి జరిగింది. ఈ ఘటనపై స్పందించిన సీఎం కేసీఆర్ అదే రోజు నిజామాబాద్ జిల్లా బాన్సువాడలోని ఎన్నికల ప్రచారంలో సభలో మాట్లాడారు. అయితే, ఈ వ్యాఖ్యలు రెచ్చగొట్టేలా ఉన్నాయంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. దీన్ని పరిశీలించిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ భారత ఎన్నికల సంఘానికి రిపోర్ట్ చేశారు. దీన్ని పరిశీలించిన కేంద్ర ఎన్నికల సంఘం సీఎం కేసీఆర్ వ్యాఖ్యలు రెచ్చగొట్టేలా ఉన్నాయంటూ అడ్వైజరీ కమిటీకి లేఖ రాసింది. ఈ లేఖను కేసీఆర్ కు పంపాలని అడ్వైజరీ కమిటీ నిర్ణయించి, తగు ఆదేశాలిచ్చింది. దీంతో సీఎంకు సీఈవో వికాస్ రాజ్ లేఖను పంపించారు.

**మంత్రి కేటీఆర్‌కు కేంద్ర ఎన్నికల సంఘం నోటీసులు**

మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కేంద్ర ఎన్నికల సంఘం శనివారం నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీ రణ్‌దీప్ సూర్జేవాలా ఫిర్యాదు చేయడంతో ఈసీ నోటీసులు పంపించింది. టీ వర్క్స్‌లో జరిగిన స్టూడెంట్ ట్రైబ్ కార్యక్రమంలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై సూర్జేవాలా ఫిర్యాదు చేశారు. ఆ వ్యాఖ్యల మీద వివరణ ఇవ్వాలని ఈసీ నోటీసులలో పేర్కొంది.ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని టీ వర్క్స్ భేటీలో విద్యార్థులకు కేటీఆర్ హామీ ఇచ్చారని, అలాగే టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేస్తామని కూడా చెప్పారని, తద్వారా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో రాజకీయ కార్యకలాపాలకు ప్రభుత్వ కార్యాలయం టీ వర్క్స్‌ను ఉపయోగించుకున్నారని సూర్జేవాలా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన ఈసీ... కేటీఆర్ ప్రాథమిక ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినట్లు అభిప్రాయపడింది. రేపు మధ్యాహ్నం మూడు గంటల లోగా వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది.

## కిషన్ నగర్ లో వెల్లి ఓ కుటుంబాన్ని పలకరించిన ప్రియాంక



తెలంగాణ వీణ, సిద్ది పేట్: హుస్నాబాద్ లో సభ ముగించుకొని రోడ్డు మార్గాన తిరుగు ప్రయాణం అయిన ప్రియాంక గాంధీ హుస్నాబాద్ మండలం లోని గాంధీ నగర్ పరిధి లో కిషన్ నగర్ లోని ఓ పేద దంపతుల ఇంటికి వెళ్లి జాగీరు రమాదేవి ` రాజయ్య ల దంపతులను పలకరించారు. దీంతో ఆ దంపతులు ఆనంద పారవశ్యాన్ని లోనయ్యారు. అలాగే రోడ్డు మార్గంలో సభకు వచ్చి, తిరిగి వెళ్తున్న వాహనాల్లో నీ మహిళల తో సెల్ఫిలు దిగారు.



# బీఆర్ఎస్ ను నిరుద్యోగులు గద్దె దింపాలి

- మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గానికి రావడం ఆనందంగా ఉంది
- రాహుల్ భారత్ జోడో యాత్ర తరహా తెలంగాణలో భట్టి పాదయాత్ర చేశారని కితాబు

తెలంగాణ వీణ, ఖమ్మం : ఖమ్మం, పాలేరు, నియోజకవర్గాల్లో రోడ్ షో లో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఖమ్మం అభ్యర్థి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రియాంక గాంధీ మాట్లాడుతూ నిరుద్యోగులకు 10 సంవత్సరాలుగా ఉద్యోగాలు ఇవ్వని సీఎం కేసీఆర్ తన కుటుంబంలో మాత్రం ఉద్యోగాలు ఇచ్చుకున్నాడు. ఉద్యోగాలు కావాలనుకునే నిరుద్యోగులు ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను గద్దె దింపండని అన్నారు. కొలువులు ఇచ్చే కాంగ్రెస్ పార్టీని గెలిపించండి. తెలంగాణ ఇచ్చింది కేసీఆర్, కేసీఆర్ కుటుంబం బాగు కోసం కాదు. రైతులు, ఆడబిడ్డలు, యువత, విద్యార్థులు తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నారు. మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం మీ కలలను నిజం చేయలేదు. పది సంవత్సరాలుగా ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను భ్రష్టు పట్టించిందని అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న కొలువులను భర్తీ చేశాయి. ప్రజల సంపదను ప్రజలకు పంచాయి. యువతకు కొలువులు, అందరికీ ఇండ్లు, మహిళలకు ఆర్థిక స్వాలంబన అందించే పథకాలు, రైతులకు రుణమాఫీ చేసే ప్రభుత్వాన్ని తెలంగాణలో ఎన్నుకోవాలని ఆమె అన్నారు. తెలంగాణలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే ప్రజల సంపద ప్రజలకు అందుతుంది. తెలంగాణలో మార్పు రావాలి. కాంగ్రెస్ కావాలి. మధిర కాంగ్రెస్ అభ్యర్థి భట్టి విక్రమార్కమల్లు, ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు, పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించండని ఆమె కోరారు.

**ప్రియాంక కు భట్టి స్వాగతం**

ఎన్నికల ప్రచారానికి ఖమ్మం వచ్చిన ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ హెలిప్యాడ్ వద్ద సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఘనంగా స్వాగతం పలికారు.ప్రియాంక గాంధీ గారి మెడలో పార్టీ కండువా వేసి, శాలువా కప్పి ఘనంగా సత్కారించారు. సర్దార్ పటేల్ స్టేడియం నుంచి ఖమ్మం పట్టణంలోని పాత బస్టాండ్, కిమ్స్ హాస్పిటల్ ఏరియాలో ప్రారంభమైన రోడ్ షో లో ప్రజలకు అభివాదం చేస్తూ ప్రియాంక గాంధీ పాల్గొన్నారు

**ప్రియాంక ర్యాలీలో భారీగా టీడీపీ శ్రేణులు**

కాంగ్రెస్ అగ్ర నేత ప్రియాంక గాంధీ ఎన్నికల ప్రచారంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. ఆమె ప్రచారానికి పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు తరలివచ్చాయి.అదేదో నాలుగైదు జెండాలు కాదు కాంగ్రెస్ జెండాలను డామినేట్ చేసేలా పసుపు జెండాలు ప్రత్యక్షమయ్యాయి. అంతే కాదండోయ్.. డ్రమ్స్ చప్పుళ్లకు డ్యాన్సులు వేస్తూ పెద్ద కోలాహలమే చేశారు తెలుగు తమ్ముళ్లు. కాగా ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న తుమ్మల నాగేశ్వరరావు.. బహిరంగంగానే టీడీపీ మద్దతు కోరుతున్నారు. తనకు రాజకీయ జన్మనిచ్చింది ఎన్టీఆర్ అని.. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటానంటున్నారు. కాగా తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేయట్లేదని టీడీపీ ప్రకటించిన విషయం తెలిసిందే. అయినా



కానీ టీడీపీ శ్రేణులు మాత్రం పలు చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ర్యాలీలు, సభల్లో పాల్గొంటున్నారు.

**తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజల ప్రభుత్వం వస్తుందని సోనియాగాంధీ ఆశపడ్డారు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజా ప్రభుత్వం వస్తుందని సోనియాగాంధీ ఆశపడ్డారని, కానీ ఈ తొమ్మిదిన్నరేళ్ల కాలంలో ప్రజల ఆశలు నెరవేరలేదని ఏఐసీసీ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ అన్నారు. మధిరలో నిర్వహించిన ప్రచార సభలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ... మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గానికి రావడం ఆనందంగా ఉందన్నారు. భట్టి పాదయాత్ర చేసినందుకు అభినందిస్తున్నానన్నారు. నిన్న రాత్రి సోనియా గాంధీకి ఫోన్ చేశానని, రేపు భట్టి నియోజకవర్గానికి వెళ్తున్నట్లు చెప్పానన్నారు. భట్టి తెలంగాణ కోసం ఎంతో ఉద్యమించారని ఆమె గుర్తు చేసుకున్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర తరహా తెలంగాణలో భట్టి పాదయాత్ర చేశారని కితాబునిచ్చారు. వీరు తమ పాదయాత్రల ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకున్నారన్నారు. తెలంగాణ ప్రజల కలలు సాకారం చేయడానికి బలమైన ప్రభుత్వం రాబోతుందని సోనియా గాంధీ బలంగా నమ్ముతున్నారన్నారు. ప్రజల బాధలను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ప్రభుత్వ పెద్దలు సంపదను దోచుకున్నారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. పెరిగిన ధరలతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. పేపర్ లీకులు జరుగుతుంటే తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతమన్నారు. తాను 30 నిమిషాలు మాట్లాడితే మూడుసార్లు కరెంట్ పోయిందన్నారు.








# బీఆర్ ఎస్ పాలనా అంతా మోసం

తెలంగాణ వీణ, నల్గోండ : ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిగులు ఆదాయం ఉన్న తెలంగాణ బీఆర్ఎస్ పాలనలో దివాలా తీసిందని కేంద్రం హోంమంత్రి అమిత్ షా అన్నారు. సీఎం కేసీఆర్ పదేళ్ల పాలనలో అవినీతి తప్ప ఏం చేయలేదని విమర్శించారు. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో భూముల వేలంలో రూ.4 వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ఔటర్ రింగ్ రోడ్డు లీజు వేలంలో, కాళేశ్వరం ప్రాజెక్టులోనూ భారీగా అవకతవకలు జరిగాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. బీఆర్ఎస్ ను మళ్లీ గెలిపిస్తే ప్రజల సొమ్ము దోచుకుంటారని ధ్వజమెత్తారు. బీజేపీ అధికారంలోకి వస్తే మతపరమైన రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెప్పారు. వరికి క్వింటాల్ కు రూ.3,100 చెల్లిస్తామని, పెట్రోల్, డీజిల్ పై వ్యాట్ తగ్గిస్తామని పేర్కొన్నారు. ఆడపిల్లల పేరు మీద రూ.2 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తామని స్పష్టం చేశారు. పదేళ్లలో తెలంగాణకు రూ.2.50 లక్షల కోట్లు ఇచ్చినట్లు వివరించారు. యువత, దళితులు, వెనుకబడిన వర్గాలు చాలా అసంతృప్తితో ఉన్నారని, ఈసారి తెలంగాణ ప్రజలు బీజేపీకి అండగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.సీఎం కేసీఆర్ పాలనలో ఉద్యోగాల పేరుతో మోసం చేశారని, లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని గొప్పగా చెప్పి పూర్తి చేయలేదని అమిత్ షా మండిపడ్డారు. 'నిరుద్యోగులకు రూ.3 వేల భృతి ఇవ్వలేదు. ఉద్యోగ పరీక్షల పేపర్లు లీక్ చేసి కుంభకోణానికి పాల్పడ్డారు. రైతులకు రూ.లక్ష రుణమాఫీ ఇప్పటివరకూ పూర్తి చేయలేదు. 4 మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం కలగానే మిగిలింది. తెలంగాణ విమోచన దినోత్సవం కూడా నిర్వహించడం లేదు. ఎంఐఎంకు భయపడి ముస్లిం రిజర్వేషన్లు కల్పించారు.' అని విమర్శించారు. డబుల్ బెడ్రూం, దళిత బంధు పథకాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు చేతివాటం ప్రదర్శించారని ఆరోపించారు. రూ.వేల కోట్లు ఖర్చు చేసినా మిషన్ కాకతీయ పనులు పూర్తి కాలేదని మండిపడ్డారు.తెలంగాణలో గత పదేళ్లుగా కుటుంబ పాలనే నడిచిందని అమిత్ షా అన్నారు. కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ మూడూ కుటుంబ పార్టీలేనని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో వీరి జెండాలు వేరైనా అజెండా ఒకటేనని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ వాళ్లను గెలిపిస్తే, వారు వెళ్లి బీఆర్ఎస్ లో కలుస్తారని పేర్కొన్నారు. సుదీర్ఘ పోరాటాలు చేసి, 1200 మంది యువత బలిదానాల తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిరదన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా సాధించుకున్న రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. ఈ ఎన్నికలు తెలంగాణకు అత్యంత కీలకమైనవని, మీ ఓటు తెలంగాణ, దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుందని, ఎన్నికల్లో బీజేపీకి భారీ మెజార్టీ ఇవ్వాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల కలలు సాకారం చేసే బాధ్యత తాము తీసుకుంటామని, బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని పునరుద్ఘాటించారు.

**ఇక్కడ పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలకు కేసీఆర్ ప్రభుత్వమే కారణం: అమిత్ షా**


డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి అని, అలాగే దేశంతో పాటు రాష్ట్రంలోనూ బీజేపీ గెలిస్తే దేశానికి భద్రత మరింతగా సాధ్యమవుతుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. పటాన్‌చెరులో సకల జనుల విజయ సంకల్ప సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేసీఆర్ వేలకోట్లు దోచుకున్నారని, తెలంగాణలో బీఆర్ఎస్ గెలిస్తే మజ్లిస్ పార్టీ వంటి మతోన్మాద శక్తులకు అవకాశం ఇచ్చినట్టే అవుతుందని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే మజ్లిస్ పార్టీకి చెందిన ఓవైసీకి ఓటేసినట్లు అవుతుందన్నారు. బీజేపీ గెలిచాక తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో అవినీతి రాజ్యమేలుతోందని, పేపర్ లీకేజీలతో నిరుద్యోగులు ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరుగుతోందన్నారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చాక అసాధ్యమనుకున్న ఎన్నో పనులు చేసిందన్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తవుతోందని, కశ్మీర్‌ను కాపాడుకున్నామని గుర్తు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ గెలిస్తే మజ్లిస్ వంటి మతోన్మాద శక్తులకు అవకాశం ఇచ్చినట్టే అవుతుందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలకు కేసీఆర్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పిన ఘనత బీజేపీదే అన్నారు. బీజేపీని గెలిపిస్తే ఉద్యోగాలు ఖచ్చితంగా వస్తాయన్నారు. కేసీఆర్ వేలకోట్లు దోచుకున్నారని ఆరోపించారు.





# పైలెట్ రోహిత్ రెడ్డి ఇంట్లో ఐటీ రైడ్స్

తెలంగాన వీణ, హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల దగ్గర పడుతున్న వేళ ఐటీ అధికారుల దాడులు కలకలం రేపుతున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో ఐటీ అధికారులు శనివారం సోదాలు నిర్వహిస్తున్నారు. వికారాబాద్ జిల్లా తాండూరులోని రోహిత్ రెడ్డి నివాసంలో తనిఖీలు చేస్తున్నారు. ఆయన ఇంట్లో రూ.20 లక్షల నగదు, పలు రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఎమ్మెల్యే అనుచరుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, హైదరాబాద్ పాతబస్తీలోని పలు వ్యాపారుల ఇళ్లల్లో సైతం ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. శనివారం తెల్లవారుజాము నుంచే విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. కింగ్స్ ప్యాలెస్ యజమానుల ఇళ్లతో పాటు, కోహినూర్ గ్రూప్స్ ఎండీ మజీద్ ఖాన్ ఇళ్లు, కార్యాలయాల్లో






సోదాలు నిర్వహిస్తున్నారు. కోహినూర్, కింగ్స్ గ్రూపుల పేరుతో హోటళ్లలో ఫంక్షన్లు నిర్వహిస్తున్న ఈ వ్యాపారవేత్తలు ఓ రాజకీయ పార్టీకి భారీగా డబ్బు సమకూరుస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఈ దాడులు చేస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ తో పాటు శాస్త్రిపురంలోనూ సోదాలు కొనసాగుతున్నాయి.కాగా, ఇటీవల పొలిటికల్ లీడర్స్ టార్గెట్ గా ఐటీ, ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. తొలుత కాంగ్రెస్ నేతలు పారిజాత నర్సింహారెడ్డితో మొదలైన దాడులు కేఎల్ఆర్, తర్వాత మంత్రి సబిత అనుచరులు, జానారెడ్డి, మాజీ ఎంపీ పొంగులేటి ఇళ్లల్లోనూ కొనసాగాయి. రెండు రోజుల క్రితం కాంగ్రెస్ నేతలు గడ్డం వినోద్, వివేక్ ఇళ్లు కార్యాలయాల్లోనూ సోదాలు నిర్వహించారు. ఈ దాడులపై ఆయా పార్టీల నేతలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల వేళ తమను ఇబ్బంది పెట్టేందుకు ఇలా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు

## ప్రత్తిపాడు వైసీపీలో ప్రకంపనలు

### ఇద్దరు ఎంపీపీలతో సహా నలుగురు రాజీనామా!

తెలంగాణ వీణ, కాకినాడ : జిల్లాలోని ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైసీపీకి షాక్ తగిలింది. ఇద్దరు ఎంపీపీలతో సహా నలుగురు వైసీపీకి రాజీనామాలు చేస్తున్నట్లుగా ప్రకటించారు. శనివారం వైఎస్సార్ పార్టీకి ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహ మూర్తి (బుజ్జి), గంటిమళ్ళ రాజ్యలక్ష్మి, తూర్పు లక్ష్మీపురం సర్పంచ్ డాక్టర్ వీరంరెడ్డి సత్య నాగ భార్గవి, భద్రవరం ఎంపీటీసీ కొప్పుల బాబ్జీలు రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. తమ రాజీనామాలకు పత్తిపాడు ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ అవలంబిస్తున్న తీరే కారణమని వారు చెప్పారు. శనివారం కాకినాడలో ఉన్న ఓ హోటల్లో వారు వివరాలను వెల్లడిరచారు. ఈ సందర్భంగా బుజ్జి, రాజ్యలక్ష్మి, నాగ భార్గవి, బాబ్జీలు మాట్లాడుతూ ఎన్నో ఆశలతో వైకాపా ప్రభుత్వాన్నితో పాటు నియోజవర్గ ఎమ్మెల్యేగా పర్వతను గెలిపించుకున్నామని చెప్పారు. తాము ఎన్నికైన సుమారు మూడున్నర సంవత్సరకాలం నుంచి ఎమ్మెల్యే పర్వత వల్ల ఎన్నో అవమానాలు, వేధింపులకు గురవుతున్నామన్నారు. అయినా ఓర్చుకొని ఈ విషయాన్ని రీజనల్ కోఆర్డినేటర్ పీవీ మిథున్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు కురసాల కన్నబాబులకు తెలియజేసిన ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం వైకాపా పార్టీకి మాత్రమే రాజీనామా చేస్తున్నామని పదవులకు రాజీనామా చేసే విషయంలో తమ తమ అనుచరుల అభిప్రాయలు తీసుకొని నిర్ణయాన్ని ప్రకటిస్తామన్నారు. పార్టీ నిర్వహించిన సామాజిక బస్సు యాత్రకు పిలుపు ఎమ్మెల్యే పర్వత, పార్టీ నుండి గాని రాలేదన్నారు. ఇలా తమను దూరం పెట్టడంతో మనస్థాపానికి గురై రాజీనామా నిర్ణయాన్ని తీసుకున్నట్లు బుజ్జి, రాజ్యలక్ష్మి, నాగ భార్గవి, బాబ్జీలు తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గం అంతా ఎమ్మెల్యే తీరు వల్ల పార్టీలో ఉన్న నాయకులకు, కార్యకర్తలకు నష్టం వాటిల్లుతోందని అక్కడ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు భద్రత కరువైందన్నారు. పార్టీ మార్పు విషయంపై అడిగిన ప్రశ్న స్పందిస్తూ తాము సమావేశం ఏర్పాటు చేసుకొని నిర్ణయం ప్రకటిస్తామన్నారు. పోలీసుల ద్వారా ఎమ్మెల్యే పర్వత తమను బెదిరింపులతోను తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నట్లు బుజ్జి, రాజ్యలక్ష్మి, నాగ భార్గవి, బాబ్జీలు చెప్పారు.

## వైసీపీ గూటికి ముద్రగడ




తెలంగాణ వీణ, కాకినాడ : రాజకీయనేతగా కంటే కాపు ఉద్యమనేత గానే ముద్రగడ పద్మనాభం సుపరిచితం. 1978 నుంచి 1989 వరకు నాలుగు సార్లు ప్రత్తిపాడు నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. రెండుసార్లు మంత్రిగా కూడా చేసిన అనుభవం ఉంది. 1994లో తొలిసారిగా ఆయన ఓటమి చవిచూశారు. 1999, 2004 ఎన్నికల్లో కాకినాడ నుంచి ఎంపీగా పోటీ చేయగా.. ఒకసారి గెలిచి.. మరోసారి ఓడిపోయారు. 2009లో ప్రత్తిపాడు నుంచి కాంగ్రెస్ పార్టీ ఆఫర్ ఇచ్చినా.. తాను పిఠాపురం నుంచి పోటీ చేస్తానని ముద్రగడ నిర్ణయం తీసుకున్నారు. అక్కడ కూడా ఓటమి ఎదురైంది. 2014 ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా పోటీ చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలు పెద్దగా గుర్తించలేదు. దీంతో కాపు ఉద్యమాన్ని లేవనెత్తారు. టిడిపి ప్రభుత్వం పై గట్టిగానే పోరాటం చేశారు. ఈ క్రమంలో వైసీపీ గెలుపునకు పరోక్షంగా దోహదపడ్డారన్న టాక్ ముద్రగడపై ఉంది.2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముద్రగడ కాపు రిజర్వేషన్ ఉద్యమాన్ని ఉన్నఫలంగా నిలిపివేశారు. గత నాలుగు సంవత్సరాలుగా ముద్రగడ వైసీపీలో చేరుతారని ఎప్పటికప్పుడు ప్రచారం జరిగింది. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది. ఆయన తరచూ వైసిపి నేతలు కలుస్తుంటారు. కానీ వైసీపీలో చేరిక మాత్రం ఆలస్యం అవుతోంది. అయితే జనసేన పవన్ వెంట కాపులు టర్న్ అవుతున్న నేపథ్యంలో.. ముద్రగడను పార్టీలోకి తెచ్చిఆ నష్టాన్ని అధిగమించాలని జగన్ భావిస్తున్నారు. అందుకే ముద్రగడకు భారీ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కొద్ది రోజుల్లో దీనిపై స్పష్టత రానుంది. వైసీపీలో చేరిక విషయంలో ముద్రగడ క్లారిటీ ఇవ్వనున్నారు.ఆ మధ్యన పవన్ వారాహి యాత్ర సమయంలో సవాళ్లు, ప్రతి సవాళ్లకు దిగిన సంగతి తెలిసిందే. తనపై పరోక్ష వ్యాఖ్యలు చేశారంటూ పవన్ పై ముద్రగడ ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే తనపై పిఠాపురం నుంచి పోటీ చేయాలని సవాల్ చేశారు. ఈ తరుణంలో పవన్ కూడా అదే స్థాయిలో స్పందించారు. ఒకవేళ పవన్ గాని పిఠాపురం నుంచి పోటీ చేస్తే వైసీపీ అభ్యర్థిగా ముద్రగడ బరిలో దిగనున్నారని ప్రచారం జరుగుతోంది. పవన్ పోటీ చేయకపోతే ముద్రగడ సైలెంట్ అవుతారని.. ఆయన కుమారుడు గిరిబాబు ప్రత్తిపాడు నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తారని టాక్ నడుస్తోంది. వచ్చే సంవత్సరం ఏపీ నుంచి ఖాళీ అవుతున్న మూడు రాజ్యసభ స్థానాల్లో.. ఒకదానిని ముద్రగడకు కేటాయించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాజ్యసభ స్థానాలు విషయంలో కాపులకు ఇంతవరకు ప్రాతినిధ్యం దక్కలేదు. అందుకే ముద్రగడకు ఇచ్చి కాపులను కొంతవరకు ఉపశమనం కలిగించి తన వైపు తిప్పుకోవాలని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే కొద్దిరోజులు వ్యవధిలోనే ముద్రగడ వైసీపీలో చేరిక విషయమై స్పష్టత రానుంది.

## నెల్లూరు నగర కార్పొరేషన్ వద్ద ఉద్రిక్తత

తెలంగాణ వీణ, నెల్లూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో తమకు ఇచ్చిన హామీ ప్రకారం తమ సమస్యలు పరిష్కరించి, తమని వెంటనే పర్మినెంట్ చేయాలి అంటూ నెల్లూరు నగర కార్పొరేషన్ ను నగర పారిశుధ్య,ఇతర కార్మికులు ముట్టడిరచారు. శనివారం జు నెల్లూరు నగర కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం జరుగుతుంది,ఈ సందర్భంగా నెల్లూరు నగర కార్పొరేషన్ లో 54 వార్డులకు గాను 54 వార్డులు వైసిపి పార్టీ గెలిచిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో కార్పొరేషన్ లో పనిచేసే కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులును,ఇతర కొన్ని విభాగా కార్మికులను రెగ్యులర్ చేస్తా మని హామీ ఇచ్చారని కానీ రాష్ట్రం లో ప్రభుత్వం ఏర్పడి 5 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇప్పటికీ పారిశుధ్య కార్మికులు ను రెగ్యులర్ చేయలేదని కరోనా సమయం లో ప్రాణాలకు తెగించి ఫ్రంట్ లైన్ వారియర్స్ గా పని చేసిన కార్మికులకు ఇచ్చిన హామీ లు నెరవేర్చలేదని ఈ రోజు నెల్లూరు నగర కార్పొరేషన్ లో జరుగుతున్న కౌన్సిల్ సమావేశం లో పారిశుధ్య కార్మికులను రెగ్యులర్ చేసే విధంగా కౌన్సిల్ లో చర్యలు తీసుకోవాలని పారిశుధ్య కార్మికులు ఇతర విభాగం కార్మికులు సిపిఎం, సీపీఐ, సీఐటీయూ నాయకులతో కలిసి నెల్లూరు నగర కార్పొరేషన్ ను



## మరో 9 ప్రభుత్వ పాలిటెక్నిక్‌లకు

# నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్

**నైపుణ్యాభివృద్ధి శాఖ కార్యదర్శి సురేష్ కుమార్**

**ఇప్పటికే 9 పాలిటెక్నిక్ లలో 17 ప్రోగ్రామ్స్ కు ఎన్బీఏ**

**కొద్ది రోజుల్లో అన్ని ప్రభుత్వ పాలిటెక్నిక్ లకు అక్రిడేషన్**



తెలంగాణ వీణ, విజయవాడ : రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ లకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్బీఏ) సాధించాలన్న సాంకేతిక విద్యా శాఖ ప్రయత్నాలు సత్ఫలితాలని ఇస్తున్నాయని నైపుణ్యాభివృద్ధి శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ తెలిపారు. శనివారం దీనికి సంబంధించిన వివరాలను అందిస్తూ ఇప్పటికే 9 పాలిటెక్నిక్ లలో 17 ప్రోగ్రామ్స్ కు ఎన్బీఏ దక్కగా, రాష్ట్రంలోని మరో తొమ్మిది ప్రభుత్వ పాలిటెక్నిక్ లు కొత్తగా ఎన్బీఏ గుర్తింపు పొందాయన్నారు. అన్ని పాలిటెక్నిక్ లు ఆదిశగా విజయం సాధించేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామని వివరించారు. మొత్తం 16 ప్రోగ్రామ్లలో తొమ్మిది పాలిటెక్నిక్ లకు నూతనంగా నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ నుండి గుర్తింపు లభించిందని సురేష్ కుమార్ వివరించారు. పాలిటెక్నిక్ విద్యను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాల మేరకు నిర్వహించాలన్న ప్రభుత్వ లక్ష్య సాధన దిశలో ముందడుగు వేస్తున్నామన్నారు. ప్రతి ఒక్క ప్రభుత్వ పాలిటెక్నిక్ ను ఉన్నత స్థాయి ప్రమాణాల మేరకు తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని నైపుణ్యాభివృద్ధి శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ తెలిపారు. ఫలితంగా శ్రీకాకుళం, విజయవాడ, కుప్పం, అనకాపల్లి, గన్నవరం, కళ్యాణ దుర్గం , అముదాలవలస, గుంటూరు, నంద్యాల, కలికిరి, పార్వతీపురం, రాజంపేట, కాకినాడ, ధర్మవరం, చంద్రగిరి, ఆత్మకూరు పాలిటెక్నిక్ లు వేర్వేరు బ్రాంచ్ లలో ఎన్బీఏ గుర్తింపును దక్కించుకున్నాయన్నారు. తొలిదశలో 41 ప్రభుత్వ పాలిటెక్నిక్ లకు ఎన్బీఏ కోసం ప్రయత్నించగా, ఇప్పటి వరకు 18 పాలిటెక్నిక్ లు ఎన్బీఏ గుర్తింపు పొందాయి. రాష్ట్రంలో మొత్తం 87 ప్రభుత్వ పాలిటెక్నిక్ లు ఉండగా మిగిలిన 46 పాలిటెక్నిక్ లలో 43 సంస్థలకు 2024`2025 విద్యా సంవత్సరంలో గుర్తింపు వచ్చేలా కార్యాచరణ అమలు చేస్తున్నామని సురేష్ కుమార్ స్పష్టం చేసారు. అయితే నూతనంగా మూడు పాలిటెక్నిక్ లు ప్రారంభించగా వీటికి మూడు సంవత్సరాల తరువాత ధరఖాస్తు చేయవలసి ఉంది. ఎన్బీఏ ప్రమాణాలకు అనుగుణంగా పాలిటెక్నిక్ లను తీర్చి దిద్దటంలో సాంకేతిక విద్యా శాఖ విశేష కృషి చేసింది. అక్రిడిటేషన్ ఆవశ్యకతను గుర్తిస్తూ అయా సంస్థలలో విప్లవాత్మకమైన మార్పులకు సాంకేతిక విద్యా శాఖ శ్రీకారం చుట్టింది. వృత్తిపరమైన విద్యా రంగంలో నాణ్యత, ఔచిత్యానికి హామీ ఇచ్చి, అత్యున్నత స్థాయి విశ్వసనీయతను నిర్ధారించడం ధ్యేయంగా అంతర్జాతీయ ప్రమాణాల అక్రిడిటింగ్ ఏజెన్సీగా భారత్ లో ఎన్బీఏ వ్యవహరిస్తోంది. ఉన్నత విద్యా వ్యవస్థలో బోధన, స్వీయ`మూల్యాంకనం, జవాబుదారీతనం, నాణ్యతా ప్రమాణాల పెంపు, నిపుణుల తయారీ వంటి అంశాలను ఎన్బీఏ పరిశీలిస్తుంది.

**రానున్న రెండు నెలల్లో మరో 11 పాలిటెక్నిక్ లకు ఎన్బీఏ: చదలవాడ నాగరాణి**


రానున్న రెండు నెల్లో మరో 11 పాలిటెక్నిక్ లకు ఎన్బీఏ లభించే అవకాశం ఉందని, ఇందుకు సంబంధించిన పనులు వేగంగా సాగుతున్నాయని సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్ గుర్తింపు సాధనలో భాగంగా చేస్తున్న కార్యక్రమాలు ప్రభుత్వ పాలిటెక్నిక్ లకు నూతనత్వాన్ని ఆపాదిస్తున్నాయన్నారు. విద్యార్థులకు ఉపాధి ఏ మేరకు లభిస్తుందన్న దానిని కూడా ఎన్బీఏ పరిగణనలోకి తీసుకుంటుదని , ఆక్రమంలో వారికి తక్షణం ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అదనపు అన్ లైన్ కోర్సులు కూడా అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. అయా కళాశాలలోని అన్ని విభాగాలు ఆధునికతను సంతరించుకున్నాయన్నారు. పరిసరాల పరిశుభ్రతతో మొదలు భవనాలకు రంగులు వేయటం, ప్రయోగశాలల ఆధునీకరణ, విద్యార్థులకు వసతుల మెరుగు, సిబ్బంది రేషనలైజేషన్ ఇలా మార్పులకు ఆస్కారం ఏర్పడిరదన్నారు. విద్యార్థుల వసతి గృహాలు సైతం మెరుగు పరిచామని, ఫలితంగా ఒక కొత్త ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థ నడిచేందుకు మార్గం సుగమమైందని సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

# ఫిషింగ్ హార్బర్ ప్రమాదానికి సిగిరెట్ కారణం



తెలంగాణ వీణ, విశాఖపట్టణం : విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌లో ఇటీవల జరిగిన ఘోర ప్రమాదానికి కారణాలను నగర సీపీ రవిశంకర్ వెల్లడిరచారు. సిగరెట్ తాగి పడేయడంతో అగ్ని ప్రమాదం జరిగి 30 బోట్లు కాలిపోయాయని తెలిపారు. ఈ ఘటనకు వాసుపల్లి నాని, అతడి మామ సత్యం కారకులని భావిస్తూ, వారిని ప్రధాన నిందితులుగా తేల్చినట్లు చెప్పారు. ఫిషింగ్ హార్బర్ కేసులో ఈ ఇద్దర్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.మద్యం మత్తులో ఉన్న వారు పక్క బోటులోకి సిగరెట్ విసిరేయగా, బోటు ఇంజిన్ పై సిగరెట్ పడటంతో పాటు తీవ్ర గాలులు వీచడంతో మంటలు చెలరేగి ఫిషింగ్ హార్బర్ లో బోట్లు కాలిపోయి రూ.8 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. యూట్యూబర్ నానిని విచారణలో భాగంగా స్టేషన్ కు పిలిపించి ప్రశ్నించినట్లు సీపీ రవిశంకర్ చెప్పారు. అయితే అంతలోపే నాని ఆందోళనకు గురై కోర్టును ఆశ్రయించాడని స్పష్టం చేశారు. ఫిషింగ్ హార్బర్ ప్రమాదానికి యూట్యూబర్ నానికి ఏ సంబంధం లేదని విచారణలో తేలిందన్నారు.వెంకటేశ్ కు చెందిన బోటులో ఫిష్ ఫ్రై చేసుకున్నారు. ఆపై మద్యం సేవించారు. మత్తులో పక్కనున్న బోటు 815 నెంబర్ బోటు మీదకు సిగరెట్ విసిరేశారు. కానీ ఇంజిన్ మీద సిగరెట్ పడటం, గాలులు వీచడంతో మంటలు చెలరేగి మిగతా బోట్లకు మంటలు అంటుకుని అన్నీ బూడిదయ్యాయని సీపీ తెలిపారు.ఫిషింగ్ హార్బర్ లో అగ్నిప్రమాదానికి లోకల్ బాయ్, యూట్యూబర్ నానియే కారణమని బోటులో అతడు తన స్నేహితులతో కలిసి మందు పార్టీ చేసుకున్నాడని ఆరోపణలున్నాయి. మరోవైపు ప్రమాదం జరిగిన సమయంలోనూ యూట్యూబర్ నాని అగ్ని ప్రమాదం ఘటనపై వీడియో రికార్డ్ చేస్తూ పోస్ట్ చేశాడు. దీంతో పోలీసులు ప్రాథమికంగా యూట్యూబర్ నానిని అనుమానించి అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. అయితే పోలీసులు తనను అక్రమంగా కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని అతడు భావించాడు. లాయర్ ద్వారా కోర్టులో రిట్ పిటిషన్ వేసి బయటకు వచ్చాడు. పోలీసులు తనను చంపేసేవారంటూ నాని సంచలన ఆరోపణలు చేయడం తెలిసిందే.విశాఖ ఫిషింగ్ హార్బర్ లో అగ్ని ప్రమాదానికి సంబంధించి దర్యాప్తునకు సీసీ ఫుటేజీ కీలకంగా మారింది. దీని ఆధారంగా ప్రమాదం జరిగిన రోజు రాత్రి నవంబర్ 19న 10:48 గంటలకు హడావుడిగా ఇద్దరు వ్యక్తులు రావడం గుర్తించారు. ఆ తర్వాత 2 నిమిషాల వ్యవధిలోనే ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. అగ్ని ప్రమాద జరగడానికి కొంత సమయం ముందు ఇది జరిగింది. ఫిషింగ్ హార్బర్ లో జరిగిన ప్రమాదంలో 39 బోట్లు దగ్ధం కాగా, మరికొన్ని బోట్లు పాక్షికంగా ధ్వంసమయ్యాయని పోలీసులు వెల్లడిరచారు. మొదట యూట్యూబర్ నాని కారణమని, ఆపై మందు పార్టీలో ఉప్పుచేప వండుతుండగా ప్రమాదం జరిగిందని భావించారు. కానీ పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసిన విశాఖ పోలీసులు ఈ ప్రమాదానికి కారకులని గుర్తించి, ఇద్దరు నిందితుల్ని అరెస్ట్ చేశారు. వాసుపల్లి నాని, అతడి మామ సత్యం మందు పార్టీ చేసుకున్నారని, ఈ క్రమంలో సిగరెట్ విసిరేయడంతో అది భారీ అగ్నిప్రమాదానికి కారణమైనట్లు వివరించారు.

# అడ్డదారిలో విశాఖకు ఎందుకు



తెలంగాణ వీణ, విశాఖపట్టణం : విశాఖకు ప్రభుత్వ కార్యాలయాల తరలింపు అంశంపై తెలుగుదేశం పార్టీ నేత గంటా శ్రీనివసరావు సీఎం జగన్ పై మండిపడ్డారు. కోర్టులను పట్టించుకోకుండా ఎందుకు హడావుడిగా తరలిస్తున్నారని ప్రశ్నించారు. ఈ మేరక్ సోషల్ మీడియా స్పందించారు. అయ్యా జగన్ గారు విశాఖ ఎందుకొస్తున్నారు .. . దేనికోసం వస్తున్నారు. ఇలా అడ్డదారిలో రావాల్సిన అవసరం ఏమొచ్చిందో సమాధానం చెప్పండి....? ప్రశాంత నగరంగా పేరున్న విశాఖ మీ రాజధాని ప్రకటనతో అరాచకాలకు అడ్డాగా మారింది. పులివెందుల పంచాయితీలు నడుస్తున్నాయి. ఎప్పుడు మీ స్వార్థం, మీ రాజకీయ లబ్ధి తప్పా.. మా విశాఖ ప్రజల మనోవేదన మీకు పట్టడంలేదని విమర్శలు గుప్పించారు. ఈ మూడు నెలల ముచ్చట కోసం వేల కోట్ల ప్రజా ధనాన్ని తగలేస్తున్నారు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే విశాఖ రాజధానిపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టండి నూటికి 99% మంది ప్రజలు రాజధాని వద్దనే చెబుతారు. ఎన్నికలకు మూడు నెలల ముందు విశాఖ వచ్చి ఏమి సాదిద్దాం అనుకుంటున్నారు. రాజధాని అమరావతేనని, అక్కడి నుంచి ప్రభుత్వ కార్యాలయాల్ని తరలించవద్దని హైకోర్టు స్పష్టంగా తీర్పు చెప్పినా జగన్ మోహన్ రెడ్డి వక్రబుద్ధితో అడ్డదారిన ఈ తరలింపు ఎవరికోసం. ఆ ఆదేశాలు అమల్లో ఉండగానే దొడ్డిదారిన జీవో ఇవ్వడం కోర్టుధిక్కారం కాదా....? మీ పాలనకు ఇక 3 నెలలు ఎక్స్పైరీ డేట్ మాత్రమే మిగిలి ఉందని గుర్తుంచుకోవాలని సలహా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ నుంచే పరిపాలన చేస్తామని చెబుతున్నప్రభుత్వం అధికారుల క్యాంప్ కార్యాలయాలను గుర్తిస్తూ ఇటీవల ఉత్తర్వులు ఇచ్చారు. విశాఖలో 35 ప్రభుత్వ శాఖల కార్యాలయాల ఏర్పాటుకు భవనాలు కేటాయిస్తూ ఏపీ సర్కారు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. రిషికొండ మిలినియం టవర్స్‌లో మంత్రులు, అధికారుల క్యాంపు కార్యాలయాలను హై లెవెల్ కమిటీ గుర్తించింది. మిలీనియం టవర్స్‌లోని ఏ, బీ టవర్స్‌ను కేటాయించారు. ఈ మేరకు సీఎస్ జవహర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. శాఖల సొంత భవనాలు, స్థలాలను తొలి ప్రాధాన్యంగా వినియోగించాలని ఆదేశాలు జారీ చేశారు. సొంత భవనాలు లేని శాఖలు, అధికారుల కార్యాలయాలకు మిలీనియం టవర్స్‌ను కేటాయించారు.ముఖ్యమంత్రి, మంత్రులు ఉత్తరాంధ్రలో సమీక్షలకు వెళ్లినప్పుడు ఉపయోగించేందుకు మిలినియం టవర్స్‌లో ఏ, బీ టవర్స్‌ను కేటాయించారు. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనల సమయంలో వినియోగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, కమిటీ నివేదిక మేరకు సీఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. శాఖల సొంత భవనాలు, స్థలాలను తొలి ప్రాధాన్యంగా వినియోగించాలని వెల్లడిరచారు. మొత్తం 2 లక్షల 27వేల చదరపు అడుగుల ప్రభుత్వ భవనాల స్థలాలు గుర్తించారు. మిలినియం టవర్స్‌లో లక్ష 75 వేల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని గుర్తించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి సమీక్షల కోసం అని చెబుతున్నా.. సమీక్షల కోసం ఇంత పెద్ద ఎత్తు కార్యాలయాలు ఎందుకని అనధికారికంగా రాజధానిని తరలించడమేనని విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై ప్రభుత్వం ఇంకా స్పందించలేదు.

# కోర్టుల చుట్టూ ఏపీ రాజకీయాలు

తెలంగాణ వీణ, విజయవాడ : తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో.. ప్రభుత్వం తీసుకున్న విధానపరమైన నిర్ణయాలపై ఆళ్ల రామకృష్ణారెడ్డి లాంటి నేతలు న్యాయస్థానాలను ఆశ్రయించేవారు.భూ కేటాయింపులు,మంత్రివర్గ ఆమోదంలో కుండా చేసే నిర్ణయాలపై కోర్టుకు వెళ్లేవారు. ఒకరకంగా చెప్పాలంటే అప్పట్లో కేసులకు వెళ్లి అడ్డుకోవడం అరుదు.కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విధానాలపై కోర్టులను ఆశ్రయించడం పెరిగిపోయింది.ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా.. ఏ పాలసీని ప్రకటించినా తెలుగుదేశం పార్టీ శ్రేణులు కోర్టును ఆశ్రయించడం పరిపాటిగా మారింది. వైసిపి ఎంపీ రఘురామకృష్ణంరాజు సైతం ఇష్టారాజ్యంగా కోర్టులో పిటిషన్ వేసిన సందర్భాలు కనిపిస్తున్నాయి.ఒకానొక దశలో వైసిపి ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాలపై కోర్టుల ప్రభావం అధికంగా ఉండేది. చాలా పథకాల విషయంలో సైతం ప్రతికూల తీర్పులు వచ్చాయి. విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో అటు ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోకపోగా..ఇటు విపక్షాలు సైతం బాధ్యతాయుతంగా వ్యవహరించకపోవడంతోఏపీ విషయంలో కోర్టులో పిటిషన్లు పెరిగిపోయాయి. న్యాయస్థానాల జోక్యం అనివార్యంగా మారింది. ఈ విషయంలో ఎల్లో మీడియా వాదన కూడా వింతగా ఉండేది. చంద్రబాబు సర్కార్ నిర్ణయం తీసుకుంటే ఒప్పు.. జగన్ సర్కార్ తీసుకుంటే తప్పు అన్న కోణంలోఎల్లో మీడియా వ్యవహరిస్తూ వచ్చింది. ప్రజా ప్రయోజనాల పిటిషన్ల వెనుక రాజకీయం దాగి ఉందన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే కొన్ని రకాలైన ప్రభుత్వ నిర్ణయాలపై కూడా కోర్టులో కేసులు ప్రతిబంధకంగా మారాయి.చాలా సందర్భాల్లో ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఆ పరిస్థితి వచ్చిందని ఎల్లో మీడియా ప్రచారం చేసింది. అందుకు తగ్గట్టుగానే ఒక సీన్ క్రియేట్ చేయాలని చూశారు. వరుసుగా కోర్టు కేసులతో జగన్ సర్కారును ఉక్కిరిబిక్కిరి చేయడానికి ప్రయత్నించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో కోర్టులే రాజకీయ వేదికగా మారిపోయాయని చెప్పడానికి ఎటువంటి అతిశయోక్తి కాదు. చాలా రకాల నిర్ణయాలపై, ప్రభుత్వ పాలసీలపై కోర్టులను ఆశ్రయించారు. కొన్నిసార్లు అడ్డుకోగలిగారు. దానినే ప్రతిపక్షాల విజయంగా చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడు అదే న్యాయస్థానాల్లో తమకు చుక్కెదురు జీర్ణించుకోలేకపోతున్నారు.చట్టం, న్యాయం అందరి దృష్టిలో ఒకటేనన్న విషయాన్ని గుర్తించుకోలేకపోతున్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలి

**ఎస్సై మల్లికార్జున**



తెలంగాణ వీణ, తుగ్గలి : ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని తుగ్గలి ఎస్సై మల్లికార్జున తెలియజేశారు.శుక్రవారం రోజున ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున తుగ్గలి హైవేపై పరిమితిని మించి ఎక్కించిన స్కూల్ పిల్లలు మరియు ప్రయాణికుల యొక్క ఆటోలు మరియు డ్రైవర్లకు లైసెన్స్ లేని మరియు ఇన్సూరెన్స్ లేని ఆటోలను సీజ్ చేసి ఆదోని ఎంవిఐ కు పంపగా 30,050/` జరిమానా విధించారని,ఆటో డ్రైవర్లు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఇన్సూరెన్స్ కలిగి ఉండవలెనని,అదేవిధంగా పరిమితికి మించి ప్రయాణికులను గాని,స్కూల్ పిల్లలను గాని ఆటోలలో తీసుకుని వెళ్ళకూడదని ఆటో డ్రైవర్లకు ఎస్ఐ తెలియజేశారు.

## పెందుర్తి లో వైకాపా సామాజిక సాధికార బస్సు యాత్ర

**ముఖ్య అతిథులుగా వైవి సుబ్బారెడ్డి, బూడి ముత్యాల నాయుడు, గుడివాడ అమర్నాథ్ ,ఎంపీ సత్యవతి స్థానిక ఎమ్మెల్యే ఆదీప్ రాజ్ హాజరు**

తెలంగాణ వీణ, పెందుర్తి .వైసిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా నేడు పెందుర్తి నియోజకవర్గం లో ఈ బస్సు యాత్ర కొనసాగింది.. ముందుగా పెందుర్తి నియోజకవర్గం సంబంధించి వేపగుంట జీవీఎంసీ కళ్యాణమండపంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి మంత్రులు బుడి ముత్యాల నాయుడు, అమర్. స్థానిక ఎమ్మెల్యే అదీప్ రాజ్ ఎంపీ సత్యవతి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ... సీఎం జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు ఈ సామాజిక సాధికార బస్సుయాత్ర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.. ఇప్పటికే ఈ యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు.. అనంతరం సబ్బవరం లో జరిగే భారీ బహిరంగ సభకు కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరారు.

## రానున్నది డబల్ ఇంజన్ సర్కార్ - రామచంద్రరావు

తెలంగాణవీణ, మల్కాజిగిరి ; రాష్ట్రంలో రాబోయేది డబల్ ఇంజన్ సర్కారే నని మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఎన్. రాంచందర్రావు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన నియోజక వర్గంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ బీజేపీని గెలిపించాలని అభ్యర్థించారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోల్సి బాధ్యత అందరిపై ఉందని కేంద్రమంత్రి అశ్విన్కుమార్ చౌబే అన్నారు. యాప్రాల్ లో నిర్వహించిన దీపయజ్ఞ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ సంస్కృతి చాలా పవిత్రమైనదన్నారు. తెలంగాణలో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మల్కాజిగిరిలో పార్ట అభ్యర్థి రాంచందర్రావును అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మల్కాజిగిరి అభివృ ద్ధికి కృషి చేస్తారని తెలిపారు. కేంద్రంలో 27 మంది బీసీలకు మంత్రిత్వ శాఖ కేటాయించిన పార్టీ బీజేపీ అన్నారు. కార్యక్రమంలో గౌతమ్ ప్రజాపతి, నిర్మల యాదవ్, శశికళ, అశ్విన్, మనోజ్ ముదిరాజ్, శివ యాదవ్, సాయి పటేల్, అర్జున్, లక్ష్మి, ప్రమీల, భాస్కర్, శ్రీధర్, నాయకులు పాల్గొన్నారు. కార్య క్రమంలో గౌతమ్ ప్రజాపతి, నిర్మల యాదవ్, మనోజ్, శివయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**మల్కాజిగిరిలో...**

వినాయక్ నగర్ చౌరస్తా, కృప కాంప్లెక్స్ తదితర ప్రాంతాల్లో మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్, బీజేపీ సీనియర్ నాయకులు బాలలింగం, డి ఎన్ వెంకటేష్, డా నర్సింహాగౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, అంజయ్య,సుస్మితలు ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీజేపీ అభ్యర్థి రామచంద్రారావును గెలిపించాలని కోరారు. సర్దార్ పటేల్ నగర్ లో బీజేపీ సంచారిత కళా బృందాలు చేసిన నాట్య ప్రదర్శన జనాలను విశేషంగా ఆకట్టు కుంది. స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ బీసీ ముఖ్యమంత్రి నినాదం తో వచ్చిన బీజేపీకి బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## కుత్బుల్లాపూర్ లో జోరుగా బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్ ప్రచారం

**మహిళల మంగళ హారతులతో స్వాగతం....**

**ఓటర్ల నుంచి విశేష స్పందన ....**

తెలంగాణవీణ, కుత్బుల్లాపూర్ ; కుత్బుల్లాపూర్ లో బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్ ఎన్నికల ప్రచారాన్ని మమ్మురంగా నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలోని మహిళలలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలుకుతూ మద్దతు ప్రకటిస్తున్నారు. శనివారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో కేపీ వివేకానంద్ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో నిజాంపేట్ కార్పొరేషన్ లో కోట్లాది రూపాయలు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపట్టామనీ, రానున్న ఎన్నికల్లో తిరిగి తనను ఆశీర్వదిస్తే మరింత అఅభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ప్రచారంలో ప్రజలనుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు కొలన్ మీనా సునీల్ రెడ్డిలతో పాటు పలువురు నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## మహిళలను ఆర్థికంగా మోసం చేసిన వారిపై
# కఠిన చర్యలు తీసుకోవాలి



తెలంగాణ వీణ, కర్నూలు : మహిళను ఆర్థికంగా మోసం చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కురవ సంఘం నాయకులు రిలే నిరాహార దీక్షలను నిర్వహిస్తున్నారు.కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో బాధిత మహిళలకు అండగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.కర్నూలు నందలి స్థానిక ధర్నా చౌక్ నందు కమ్మ వెంకటేశ్వర్లు మోసానికి బలైన కురువ సుగుణమ్మ ,లక్ష్మీ లకు న్యాయం చేయాలని కురువ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యం.కె. రంగస్వామి తెలిపారు.మొదటి రోజు రిలే నిరాహార దీక్షలో బాధితురాలు సుగుణమ్మతో పాటు కల్లూరు మండలం మాజీ యం.పి.పి కె.పెద్ద అమిన్, కురువ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తిన కిరణ్ కుమార్,జిల్లా బి.సి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుడిసె శివన్న , బి.సి,యస్.సి,యస్.టి,మైనారిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేషఫణి సంఘీభావంగా దీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా రంగస్వామి మాట్లాడుతూ డిఎస్పి యుగంధర్ బాబు అండతో కురువ మహిళను ఆర్థికంగా మోసం చేసినటువంటి కమ్మ వెంకటేశ్వర్లు అతనికి కొమ్ము కాస్తున్న డిఎస్పి యుగంధర్ బాబులపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే చర్యలు చేపట్టి బాధిత మహిళలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డీఎస్పీ యుగంధర్ బాబు సర్వీస్ రిజిస్టర్ ని ఒకసారి చెక్ చేస్తే అతను పనిచేసిన ప్రతి చోటా ఎలాంటి చర్యలకు పాల్పడ్డారో గమనిస్తే తెలుస్తుందని రంగస్వామి అన్నారు.స్థానిక కలెక్టరేట్ ధర్నాలో ఒక మహిళను ఇష్టం వచ్చినట్లు దూషించిన సంఘటనను మహిళలు ఇంకా మర్చిపోలేదని,అలాగే పాణ్యంలో పనిచేస్తున్న సందర్భంలో ఒక దళిత కానిస్టేబుల్ పై దాడి చేసిన విషయం,అతను ప్రవర్తించిన తీరు అప్పటి యస్.పి సీతారామాంజనేయులు ఆగ్రహానికి గురైన విషయం అందరికీ తెలిసిందేనని ఆయన తెలిపారు.బి.సి,యస్.సి, యస్.టి,మైనారిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేషఫణి మాట్లాడుతూ బాధిత మహిళకు ఏదైతే పొలం అమ్ముతానని కమ్మ వెంకటేశ్వర్లు చెప్పాడో అదే పొలాన్ని డిఎస్పీ తన భార్య పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకుని ఈరోజు బాధిత మహిళ సుగుణమ్మకి మరొక బాధితురాలు లక్ష్మీకి అన్యాయం చేశారని, మహిళలను ఆర్థికంగా మోసం చేసి ఆర్థిక నేరాలకు పాల్పడిన డిఎస్పీ యుగంధర్ బాబును తక్షణమే విధుల నుంచి తొలగించి ఆపై విచారణ జరిపించాలని అతను జిల్లా పోలీసు ఉన్నతాధికారులను వారు కోరారు. బాధిత మహిళలకు న్యాయం జరగని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్.టి.ఎ యాక్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయన్న ,రచయిత రంగస్వామి,పట్నం రాజేశ్వరి,నంది విజయలక్ష్మీ, డోన్ న్యాయవాది లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాని ప్రాంభించిన
# ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన్న బేతంచెర్ల

తెలంగాణ వీణ, కర్నూలు : పట్టణంలోని రైల్వే గేటు సమీపంలో రూ.40 లక్షలతో నిర్మించిన 4వ గ్రామ సచివాలయని ప్రారంభించారు అనంతరం ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ రెడ్డి మాట్లాడుతూ పట్టణానికి 2 రైల్ ఓవర్ బ్రిడ్జిలను తీసుకువస్తాము ప్రజలకు ఏ కష్టం రానీయం. అలాగే ఈ సచివాలయ స్థల దాత పరిశ్రామికవేత్త ఈ.వి సుజాత శర్మకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి బుగ్గన టీడీపీ నిత్యావసరల ధరల పెరుగుదల నింద ప్రభుత్వంపై మోపడం సరికాదన్నారు. కోవిడ్`19 సంక్షోభంలోనూ కూడా సంక్షేమం ప్రవా హంలా కొనసాగింది బాబు ష్యూరిటీ`భవిష్యత్ కు గ్యారంటీ ఓ బూటకం అన్నారు2014లో పొదుపు మహిళల రుణాలను మాఫీ చేస్తామని టీడీపీ మాట తప్పింది పసుపు`కుంకుమ కూడా చంద్రబాబు ఎలక్షన్ స్టంట్ రైతు రుణ మాఫీపై అనేకమార్లు మాట మార్చారు చరిత్రలో మాట మీద నిలబడని వారా భవిష్యత్ కు గ్యారంటీ హామీలను తగ్గించి, కుదించి, ఎన్నికల ముం దు నెరవేర్చిన మీదా ష్యూరిటీ చెప్పింది చెప్పినట్లు చేసే వ్యక్తి ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి,చెప్పింది ఏ మాత్రం చేయని వ్యక్తే చంద్రబాబుఅమ్మఒడి, చేయూత, రైతు భరోసా, సామాజిక పెన్షన్ల పెంపులాం టివెన్నో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని అన్నారు బేతంచెర్ల పట్టణంలో రేషన్ కార్డు దారులకు ఒక్కొక్కరికి సెంటున్నర చొప్పున 11,857 ప్లాట్లు ఇవ్వాలంటే 300 ఎకరాలివ్వాలి అలాగే బేతంచెర్లలో నివేశ స్థలాలకు సానుకూలమైన స్థలం ఎకరాకు కోటి పైనే, రూ.300 కోట్లు అవసరం అయితే ప్రభుత్వ భూమిని ప్రభుత్వ ధరకే ప్రజలకిచ్చాం, ప్రైవేటు భూమిని ఇవ్వడం సాధ్యమా నిన్న మాజీ మంత్రి కే.ఈ ప్రభాకర్ కూడా డోన్ టీడీపీ ఇన్చార్జ్ బురిడీ మాటలను ఖండిరచారు 47 ఎకరాలున్న టీడీపీ డోన్ ఇన్చార్జ్ సుబ్బారెడ్డి వేలాది కోట్లతో వందలాది ఎకరాలెలా ఇస్తారన్న కే.ఈ ప్రభాకర్ మాటలకు సమాధానం చెప్పాలి సొంత పార్టీ నాయకులే మిమ్మల్ని నమ్మడం లేదు.ప్రజలు ఏమి నమ్ముతారురూ.350 కోట్లతో వాటర్ గ్రిడ్ పనులు పూర్తి చేసి త్వరలోనే ఇంటింటికీ మంచి నీటిని అందిస్తామని అన్నారు. బీ.పీ శేషారెడ్డి పీ.హెచ్.సీ ని సీ.హెచ్.సీగా చేసి మరింత అభివృద్ధి చేశాం. రోడ్లు లేక పెళ్లి చేసుకోవాలంటే నిరాకరించే స్థాయి నుంచి డోన్ వ్యాప్తంగా చక్కగా రహదారులు బీసీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల,ఐ.టీ.ఐ, పాలిటెక్నిక్ నిర్మించడం అభివృద్ధి కాదా అని అన్నారు అలాగే మన ముఖ్యమంత్రికి డోన్ ప్రజల మీదున్న అభిమానం, నా మీద నమ్మకానికి నిదర్శనమే అభివృద్ధి గతంలో అశాంతిని నింపిన నేల మీద శాంతిని పరిఢవిల్లేలా చేయగలిగాం అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ, ఉర్దూ కమిటీ సభ్యులు ముర్తూజావలి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఖాజా, సలీం, పిట్టల జాకీర్ హుస్సేన్, వెంకటేశ్వర్ రెడ్డి తాసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో న్యుమోనియా లక్షణాల పట్ల ప్రజలు
# అప్రమత్తంగా ఉండాలి

### భారతీయ డాక్టర్లు హెచ్చరిక

తెలంగాణ వీణ, న్యూఢల్లీ : చైనాలో రోజు రోజుకూ హెచ్9ఎన్2 కేసులు పెరుగుతున్నాయి. పిల్లల్లో నుమోనియా లక్షణాల తీవ్రంగా కనిపిస్తున్నాయి. దీంతో చైనాలో కొంత ఆందోళన మొదలైంది. అయితే ఈ నేపథ్యంలో భారతీయ డాక్టర్లు వార్నింగ్ ఇస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఢల్లీలోని రామ్ మనోహర్ లోహియా హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ అజయ్ శుక్లా తెలిపారు. రోటీగానే చేసే స్వచ్ఛతను ఫాలో అవ్వాలన్నారు. ఎవరికైనా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ సోకితే వాళ్లు తక్షణమే ఇతరులకు దూరంగా ఉండాలని సూచన చేశారు. వైరల్ కేసులు తొందరగా వ్యాపిస్తాయి కాబట్టి, వ్యాధి సోకిన వారికి దూరంగా ఉండాలని డాక్టర్ శుక్లా తెలిపారు.ఢల్లీలో కాలుష్యం తీవ్రంగా ఉందని, వీలైతే ఎన్95, ఎన్99 మాస్కలను వాడాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ఎప్పటికప్పుడు చేతుల్లో కడుక్కోవాలని, ఆరోగ్యకరమైన విధానాలను పాటించాలని డాక్టర్ శుక్లా తెలిపారు. స్కూల్‌కు వెళ్లే పిల్లల విషయంలో శ్రద్ధగా ఉండాలన్నారు. దగ్గు, జలుబు, జ్వరంలాంటి లక్షణాలు కనిపిస్తే పిల్లల్ని స్కూళ్లకు పంపవద్దు అని సూచించారు. శ్వాసకోస వ్యాధులతో బాధపడుతున్న పిల్లల సంఖ్య చైనాలో పెరుగుతోందని శుక్లా తెలిపారు.చైనాలో పరిస్థితి కొంత డిస్టర్బింగ్‌గా ఉందని, తమకు ఉన్న సమాచారం మేరకు రోజుకు 1200 మంది పిల్లలకు నుమోనియా లక్షణాలు కనిపిస్తున్నాయన్నారు. కోవిడ్, కఠిన లాక్‌డౌన్ వల్ల సాధారణ ప్రజల్లో ఇమ్యూనిటీపై ప్రభావం చూపిందని, దాని వల్లే కేసులుఎక్కువగా కనిపిస్తున్నట్లు చెప్పారు. రోగనిరోధక శక్తి తక్కువగా ఉండడం వల్ల కేసులు పెరుగుతున్నట్లు డాక్టర్ శక్లా చెప్పారు.

## రాహు కేతు పూజ మండపాల్లో
# తనిఖీలు నిర్వహించిన చైర్మన్

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసం శనివారం శని త్రయోదశి కావడంతో భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి భక్తులు రాహు కేతు సర్ప దోష నివారణ పూజలు చేయించుకోవడానికి కర్ణాటక ,తమిళనాడు,తెలంగాణ, కేరళ నుంచి భారీ సంఖ్యలో బక్తులు తరలివచ్చారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు 500 రూపాయల రాహు కేతు పూజ మండపంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.అనంతరం బక్తుల వద్ద దక్షిణాలు తిసుకోవద్దని పూజారుల కు సూచించారు



## రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ది లేదు

తెలంగాణ వీణ, అనకాపల్లి : జిల్లా కేంద్రంలో జరిగిన భారతీయ జనతా పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి పాల్గొన్నారు. ఈ విస్తృత స్థాయి సమావేశం రింగ్రోడ్ల గల పెంటకోట కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. రాష్ట్రంలో రైతులకు ప్రతి ఆరు నెలలకు 6000 రూపాయలు చొప్పున కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని ఆమె తెలిపారు. ఈ 6000 రూపాయలతో వైఎస్ఆర్సిపి ప్రభుత్వనీ 6000 రూపాయలు కలిపి 12000 ఇస్తున్నట్లుగా ప్రచారం చేస్తున్నారు. వైయస్సార్ ప్రభుత్వం అనకాపల్లి జిల్లాలో మూడు సుగర్ ఫ్యాక్టరీలకను తిరిపిస్తానని తెలిపి ఈ నాలుగున్నర సంవత్సరాల్లో ఈ షుగర్ ఫ్యాక్టరీ కోసం పట్టించుకునే లేదు ఈ ప్రభుత్వం. జీవీఎంసీలో డంపింగ్ యార్డు నిర్వహించడంపై ఈ ప్రభుత్వనికి చిత్తశుద్ధి లేదని తెలుస్తోంది. రాష్ట్రంలో వైయస్సార్ ప్రభుత్వం విధ్వాంసకాండ ప్రభుత్వంగా నిలిచిందని అన్నారు. ఈ వైయస్సార్ ప్రభుత్వాన్ని ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టి హింసిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో ఔటర్ రింగ్ రోడ్డు బిజీని ఏర్పాటు చేసి అనకాపల్లి ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన ప్రభుత్వం బిజెపని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో 25 లక్షల ఇల్లులకు ఒక ఇంటికి 150000 రూ చొప్పున కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తే అది వైఎస్ఆర్ ప్రభుత్వం కేటాయించిందని చెప్పుకోవడం గా ఉంది. అనకాపల్లి జిల్లాకి 7000 టిడ్కో హౌసెస్ పేద ప్రజలకు ఇచ్చే విషయంలో వైయస్సార్సీపి ప్రభుత్వం ఈ నాలుగున్నర సంవత్సరాలలో అందించడంలో విఫలమయ్యారని ఆమె ఆరోపించారు.



## కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్‌కు
# మద్దతుగా పవన్ కళ్యాణ్ రోడ్ షో

తెలంగాణ వీణా,బాచుపల్లి: బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ కు మద్దతుగా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ హనుమాన్ దేవాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు రోడ్ షోలో పాల్గొనడం జరిగింది.పెద్ద ఎత్తున జనసైనికులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# హైదరాబాద్

## సకల జనుల ముసాయిదాను అమలు చేస్తానన్న కాంగ్రెస్ కు పట్టం కడుదాం..



తెలంగాణ వీణ, కాప్రా: మాటలను వక్రీకరించి, అబద్ధాలను ప్రచారం చేయడంలో కేసీఆర్ సిద్ధహస్తుడని,సకల జనుల ముసాయిదాను అమలు చేస్తానన్న కాంగ్రెస్ కు పట్టం కడుదామని సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ కార్యదర్శి దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. రామంతపూర్ డివిజన్ లోని గోకలే నగర్, వెంకట్ రెడ్డి నగర్, శారదా నగర్, కామాక్షిపురం, వివేక్ నగర్, శ్రీనివాస్ పురం, రామ్ శంకర్ నగర్ కాలనీలలో కరపత్రాలను ఓటర్లకు పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా చేశారు.ఈ సందర్భంగా సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడగానే దళితుడిని ముఖ్యమంత్రి ని చేస్తానని ప్రకటించి గద్దెనెక్కి మోసం చేశాడని, ఈ చర్య కుటిల ఫక్తు రాజకీయ వైఖరికి నిదర్శనమని ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ళు లేని పేదలకు 2.60వేల రెండు పడకల ఇళ్ళు కట్టి కేటాయింపులు చేస్తామని చెప్పి నేటికీ పూర్తి స్థాయి ఇళ్ల నిర్మాణాన్ని చేయకుండా మోసం చేశాడని, దళితులకు 3 ఎకరాల భూమిని ఇస్తానని చెప్పి వారిని సైతం మోసం చేసిన చరిత్ర హీనుడిగా మిగులుతాడని విమర్శించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించనని చెప్పి, ఆ పార్టీ ఫిరాయింపులనే బీఆర్ఎస్ ప్రభుత్వం నిసిగ్గుగా యోగ్యత లేకున్నా ఇతర పార్టీ ఎమ్మెల్యే లను సంతలో పశువుల్లాగా కొని నీచ రాజకీయాల కు తెరలేపిన ముఖ్యమంత్రి గా రికార్డు పొందాడని అన్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలకు విరుద్ధంగా కేసీఆర్ గోబెల్స్ ను మించి ప్రచారం చేస్తున్నాడని, ఈ అబద్ధపు ప్రచారాలను చైతన్యవంతులైన ప్రజలు తిప్పికొట్టాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ బలపర్చిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుముల పరమేశ్వర్ రెడ్డి విజయంలో తోడుగా ఉంటూ, ఎన్నికల ప్రచారంలో పాల్గొని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని స్పష్టంచేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు,సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి రామ్ నారాయణ,ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్, సీపీఐ కాప్రా కార్యదర్శి లక్ష్మీ నారాయణ, సీపీఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు,ఎల్లయ్య, నర్సింగ్ రావు, రాజు, రవి, కీర్తన్, రజిని,లలిత, శోభ,యాకమ్మ,గిరిజ, గిరి బాబు,శ్రీనివాస్, మధురిమ, నవ్య తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి కేసీఆర్ కు లక్ష మెజారిటీ ఖాయం



తెలంగాణ వీణ , సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం : సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని పాములపర్తి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని మర్కుక్ మండల ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కెసిఆర్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.గ్రామాలలో ఇంటి ఇంటి ప్రచారంలో భాగంగా కెసిఆర్ చేసినటువంటి అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకువెళ్లి,కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా హ్యాట్రిక్ సాధించి మరింత అభివృద్ధి మరిన్ని కొత్త సంక్షేమ పథకాలు తీసుకువస్తాడని,కేవలం కేసీఆర్ తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలకు వివరించారు.రైతుబంధు,రైతు బీమా,కల్యాణ లక్ష్మి,ఆసరా పెన్షన్,దళిత బంధు,బీసీ బంధులాంటి అనేక సంక్షేమ పథకాలు చూసి గ్రామంలోని ప్రజలందరూ కూడా కారు గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రిని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల్ ఎంపీపీ పాండు గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య, నరేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్,యూత్ అధ్యక్షుడు మురళి, సీనియర్ నాయకుడు తాడూరి స్వామి గౌడ్, మధుసుదన్,చిలువేరి శ్రీనివాస్ గౌడ్, సుధాకర్, రాములు,లక్ష్మణ్, దుర్గాప్రసాద్, చెక్కలి నర్సింలు,గణేష్,కర్ణాకర్, చినబోయిని మల్లేష్,రామస్వామి, ఎడెల్లి మల్లేష్, కార్యకర్తలు, ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.







# బీఆర్ఎస్ ద్వారానే సబ్బండ వర్గాల సంక్షేమం

**: పద్మారావు గౌడ్**

**పద్మారావు గౌడ్ కు మద్దతు తెలిపేందుకు బారులు తీరుతున్న సంఘాలు**

తెలంగాణవీణ , సికింద్రాబాద్: వివిధ కుల సంఘాలు, స్థానిక సంక్షేమ సంఘాలు సికింద్రాబాద్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ కు మద్దతుగా ముందుకు వస్తున్నాయి. స్వచ్ఛంధంగా ఆయా సంఘాల నేతలు సమావేశాలు నిర్వహిస్తూ తమ ఏకగ్రీవ మద్దతు తీర్మానాలను అందిస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం వివిధ సంఘాల ప్రతినిధులు డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తో సమావేశయ్యారు. తమ బేషరతు మద్దతును ప్రకటించారు.

**ర్యాలీ గా తరలివచ్చిన ఎం ఆర్ పీ ఎస్ నేతలు సికింద్రాబాద్ నియోజకవర్గం ఎం ఆర్ పీ ఎస్ సీనియర్ నేత,**

మాజీ ఇంచార్జ్ నందారం సీతారాం, సీనియర్ నాయకులు సాయినాద్ ల నేతృత్వంలో సితాఫల మండీ నుంచి పెద్ద సంఖ్యలో ఎంఆర్పీ ఎస్, ఎం ఎస్ పి నేతలు శనివారం సికింద్రాబాద్ లోని పద్మారావు గౌడ్ నివాసానికి ర్యాలీ గా వచ్చి తమ మద్దతును ప్రకటించారు. నందారం సీతారం ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ ఆద్వర్యంలో బీ ఆర్ ఎస్ లో చేరుతున్నట్లు ప్రకటించారు. నేతలు ఎం.లత, మహేశ్వర్, సరళ, మేఘన, సిద్దార్థ, మనోహర్ తదితరలు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. వారికి పద్మారావు గౌడ్ స్వాగతం పలికి తమ పార్టీలో చేర్చుకున్నారు. కార్యక్రమంలో సాయినాద్ తో పాటు బీ ఆర్ ఎస్ యువ నేత రామేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా నిరంతరం ప్రజల వెంటే నేలుస్తున్నామని అందరి కష్ట సుఖాల్లో భాగస్వామ్యం అవుతున్నామని తెలిపారు. కేవలం ఎన్నికల ముందే వచ్చే పార్టీలు, వ్యక్తుల పట్ల అప్రమత్తగా ఉండాలని అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజా సంక్షేమమే తన ఏకైక ఎజెండాగా వ్యవహరిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగించే పధకాలను బీ ఆర్ ఎస్ ప్రభుత్వం విజయవంతంగా అమలు జరుపుతోందని



అన్నారు. బీఆర్ఎస్ లో చేరిన ముదిరాజ్ సంఘం నేతలు...సంజీవపురం లో ముదిరాజ్ సంఘం నేతలు బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ సమక్షంలో బీ ఆర్ ఎస్ లో చేరారు. కార్పొరేటర్ కంది శైలజ, నేతలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో భాగంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ అన్ని వర్గాలకు చెందిన వారు తమ పార్టీ కి మద్దతు తెలిపేందుకు సిద్దపడుతున్నారని పేర్కొన్నారు.

## ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి

# బండారి లక్ష్మారెడ్డి కి: క్రైస్తవ సోదరుల మద్దతు






తెలంగాణ వీణ,కాప్రా; ఉప్పల్ నియోజకవర్గం క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ క్రైస్ట్ గాస్పల్ బాప్టిస్ట్ చర్చిలో ఏర్పాటు చేసిన క్రైస్తవ సహోదరుల సమావేశంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తూ అన్ని మతాలకు సమ గౌరవం కల్పిస్తూ, ప్రతి సంవత్సరం క్రిస్మస్ పర్వదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ క్రిస్మస్ కానుక రూపంలో రాష్ట్ర మంతట కూడా క్రైస్తవ సహోదరులకు బట్టలు పంపిణీ చేయడం జరుగుతుందనీ, అన్ని మతాలకు సమాన గౌరవం కల్పిస్తూ పెద్ద ఎత్తున అధికారికంగా ఈ యొక్క పండుగలను నిర్వహించడం దేశంలో ఒక తెలంగాణ రాష్ట్రం మరియు మన ముఖ్యమంత్రి కేసీఆర్ కు మాత్రమే సాధ్యమని అన్నారు. ఉప్పల్ భగాయత్‌లో రెండు ఎకరాల్లో 10 కోట్ల రూపాయలతో క్రిస్టియన్ భవన్ నిర్మిస్తున్నారని, తెలంగాణ ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో చర్చిల నిర్మాణానికి కఠిన నిబంధనలు ఉండేవని గుర్తు చేశారు. కమ్యూనిటీకి సంబందించిన సమస్యలేమైనా ఉంటే తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న బీఆర్ఎస్ పార్టీని ఆదరించి, ఉప్పల్ నియోజకవర్గం అభ్యర్థిగా మీ ముందుకు వచ్చిన నన్ను మీరంతా ఆశీర్వదిస్తారని, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంతు శ్రీదేవీ యాదవ్, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్, గంధం నాగేశ్వర రావు ఉప్పల్ నియోజవర్గం క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తిమోతి, సెక్రటరీ ప్రభాకర్, ట్రెజరర్ సమూయేలు రంగారావు, ఫెలోషిప్ ఛైర్మన్ గోన పిలుపు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ మరియు వివిధ చర్చిల పాస్టర్లు, క్రైస్తవ సోదరులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లి వ్యాఖ్యలపై మర్రి కౌంటర్

**కేటీఆర్ ను విమర్శించే స్థాయి కాదు....**

**బెదిరింపులకు భయపడేటోట్లేవరు లేరు...**

**అధికారం కోసం కాళ్లబేరం...**

**కొడుకు సీటీ ఇవ్వకుంటే పార్టీ ఫిరాయింపు...**



తెలంగాణవీణ, మల్కాజిగిరి ; ఎంపీగా ఓటమిపాలై, కేటీఆర్ కాళ్లపై పడి ఎమ్మెల్సీ పదవి తెచ్చుకున్నది మైనంపల్లి హన్మంతరావు నేడు కేటీఆర్ ను విమర్శించే స్థాయి కాదనీ మల్కాజిగిరి బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. మైనంపల్లి హనుమంత్ రావు కేటీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై పార్టీ నేతలు కౌంటర్ ఇచ్చారు. మైనంపల్లి మల్కాజిగిరిలో ఓటమిపాలవుతారనే మతి భ్రమించి వ్యవహరిస్తున్నారనీ బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి విమర్శించారు., శనివారం నేరెడీమేట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్, మల్కాజిగిరి నియోజకవర్గ ఇంచార్జ్ నందికంటి శ్రీధర్ , కార్పొరేటర్లు, నాయకులు పాల్గొని కేటీఆర్ పై మైనంపల్లి చేసిన వ్యాఖ్యాలపై మండిపడ్డారు. మల్కాజిగిరి నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధి కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన నిధుల తోనే జరిగింది తప్ప ని సొంత ఆస్తుల తో కాలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ హన్మంత్ రావు కు చాలా అవకాశాలు ఇచ్చిందన్నారు. పదవులిస్తే జైజేలు కొట్టి కోడుకుకు టీకేట్ ఇవ్వలేదనే సాకుతో పార్టీ వీడి , కాంగ్రెస్ పార్టీలో సూటుకేసులతో టీకేట్లు తెచ్చుకున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారనీ ఈ ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ప్రపంచ స్థాయి వ్యక్తులతో అవినాభావ సంబంధాలున్న కేటీఆర్ ను విమర్శించే నైతిక విలువుల లేవన్నారు. కాంగ్రెస్ కు ఏలాంటి సేవ చేయకుండా సూటుకేసులతో టికేట్ తెచ్చుకున్న మైనంపల్లికి ప్రజలే ఖాన్ బైరీ ఇస్తారన్నారు. వ్యక్తిగత దూషనలకు పాల్పడటంతో పాటు సహనం కొల్పయి మైనంపల్లి వ్యవహరిస్తున్నారనీ ఎంబీసీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్ ఆరోపించారు. కేటీఆర్ ను విమర్శించే స్థాయి మైనంపల్లికీ లేదని ప్రజా క్షేత్రంలో ప్రజలకు చేసే సేవలను వివరించడం మానేసీ దాడులకు పాల్పడుతామంటే ప్రజలు గమనించి తగిన బుద్ధి చెబుతారన్నారు. బీఆర్ఎస్ నాయకుల పైన ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం సమాజం గ్రహిస్తోందనీ, రేపు జరగబోయే ఎన్నికల్లో నీకు , నీకొడుక్కి ప్రజలే తగిన బుద్ధి చెప్తార్నారు. నియోజకవర్గ సీనియర్ నాయకులు, డివిజన్ కార్పొరేటర్స్, మాజీ కార్పొరేటర్లు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

## కుషాయిగూడలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

తెలంగాణవీణ, కాప్రా ; ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలింపించాలంటూ పార్టీ నాయకులు, కార్యకర్తలు కుషాయిగూడ, నాగార్జుననగర్ కాలనీ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే బీఎల్ఆర్ కే మద్దతు ప్రకటించాలని కోరుతూ ఇంటింటి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజాసేవకే పనిచేసే నాయకుడు బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. బీఎల్ఆర్ ట్రస్టు ద్వార పలు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్నలను పొందిన నాయకుడు బీఎల్ఆర్ ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలనీ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బీఎల్ఆర్ నే బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సారా అనీల్, రఫీక్లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.






# మొదటిసారి అలాంటి పాత్రలో మెగాస్టార్

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వశిష్ట మల్లిడి దర్శకత్వంలో విశ్వంభర మూవీ చేస్తోన్న సంగతి తెలిసిందే మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వశిష్ట మల్లిడి దర్శకత్వంలో విశ్వంభర మూవీ చేస్తోన్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా తెరకెక్కుతోన్న ఈ సినిమాని యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది. సోషియో ఫాంటసీ కథాంశంతో ఈ మూవీని వశిష్ట మల్లిడి సిద్ధం చేస్తున్నారు. బింబిసార లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత వశిష్ట నుంచి వస్తోన్న సినిమా ఇదే కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇక ఈ చిత్రానికి కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. స్టార్ టెక్నిషియన్స్ వర్క్ చేస్తున్నారు. మెగాస్టార్ కి జోడీగా లీడ్ హీరోయిన్ కోసం వేట సాగుతోంది. ఇక మూవీలో సునీల్ ఓ కీలక పాత్రలో కనిపిస్తాడని టాక్ వినిపిస్తోంది. అది పాత్ర కంప్లీట్ హ్యూమరిక్ టచ్ తో ఉంటుందంట. ఇక ఈ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి మొదటి సారి గోదావరి జిల్లావాడిగా కనిపించబోతున్నారంట. Also Read – ఓటీటీలో మన లేడీ ఓరియెంటెడ్ చిత్రాల హవా ఇప్పటి వరకు ఆయన చేసిన సినిమాలలో గోదావరి బ్యాక్ డ్రాప్ లో వచ్చినవి చాలా తక్కువ. విశ్వంభర మూవీ మాత్రం గోదావరి బ్యాక్ డ్రాప్ లో ఉంటుందంట. అలాగే మెగాస్టార్ పాత్ర పేరు సినిమాలో దొరబాబు అని టాక్ వినిపిస్తోంది. అలాగే సునీల్ రోల్ కూడా గోదావరి స్టైల్ లోనే ఉంటుందంట. వీరిద్దరి కాంబోలో వచ్చే కామెడీ సినిమాలో హైలైట్ గా నిలుస్తుందనే మాట వినిపిస్తోంది. జగదీక వీరుడు అతిలోక సుందరి తరహాలో ఈ సినిమా కాన్సెప్ట్ ఉంటుందంట. అయితే పంచభూతాలు అనేవి ఈ చిత్రంలో కీలక ఎలిమెంట్స్ గా ఉంటాయని టాక్. మెగాస్టార్ సెకండ్ ఇన్నింగ్ లో కంప్లీట్ డిఫరెంట్ లైన్ లో చేస్తోన్న సినిమా ఇదే కావడంతో విశ్వంభర మీద ఎక్స్ పెక్టేషన్స్ హై ఎండ్ లోనే ఉన్నాయి. వశిష్ట మల్లిడి మీద కూడా చాలా పెద్ద బాధ్యతలు ఉన్నాయి. కళ్యాణ్ రామ్ ని అయితే బింబిసార సినిమా సమయంలో వశిష్ట భాగానే హ్యాండిల్ చేశారు. అయితే మెగాస్టార్ చిరంజీవిని అతను ఏ మేరకు హ్యాండిల్ చేసి తాను అనుకున్న కాన్సెప్ట్ ని అనుకున్న స్థాయిలో సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరిస్తారు అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



# మెగా కాంబినేషన్ ఎక్స్పెక్ట్ చేయొచ్చా?



మెగా ఫ్యామిలీ అంటే వెంటనే గుర్తుకు వచ్చేది మెగా ఫ్యామిలీ అంటే వెంటనే గుర్తుకు వచ్చేది మొదటిగా మెగాస్టార్ చిరంజీవి. తర్వాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. నెక్స్ట గ్లోబల్ స్టార్ రామ్ చరణ్. ఈ ముగ్గురు హీరోల సినిమాలు వస్తున్నాయి అంటే మెగా అభిమానుల సందడి నెక్స్ట లెవెల్ లో ఉంటుంది. దేశంలోనే అత్యధిక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న హీరోలలో మెగా త్రయం ముందు వరుసలో ఉంటుంది. ఈ ముగ్గురు హీరోలు ఎవరికి వారు తమకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకుని సక్సెస్ ఫుల్ హీరోలుగా దూసుకుపోతున్నారు. ప్రస్తుతం టాలీవుడ్ లో రామ్ చరణ్ టైం నడుస్తోంది. ఆర్ఆర్ఆర్ సక్సెస్ తరువాత చెర్రీ ఏకంగా గ్లోబల్ స్టార్ ఇమేజ్ ను సొంతం చేసుకున్నారు. అయితే చిరంజీవి, పవన్ కళ్యాణ్ రామ్ చరణ్ కాంబినేషన్ లో భారీ మల్టీస్టారర్ చిత్రాన్ని చూడాలని మెగా అభిమానులు ఎప్పటినుంచో కోరుకుంటున్నారు.




# ఇలియానా భర్త.. బిడ్డకి తండ్రి ఇతనే!

బిడ్డకు తండ్రి ఎవరో చెప్పమని ప్రశ్నించినా ఇన్నాళ్లు దానికి సమాధానం చెప్పకుండా స్కిప్ కొట్టింది. పెళ్లి కాకుండానే ఓ బిడ్డకు జన్మనిచ్చి ఇలియానా ఎంత ఫేమస్ అయిందో తెలిసిందే. అమీజాక్సన్ తర్వాత ఆ రికార్డు తనకే సొంతమని ప్రూవ్ చేసింది. అమీజాక్సన్ విదేశీ నటి కాబట్టి అక్కడ కల్చర్ ప్రకారం అలా చేసిందని సర్దుకున్నారు. కానీ ఇండియాలో పుట్టిన ఇలియానికి ఇలాంటి ఐడియాలో ఎలా వస్తాయంటూ తీవ్ర విమర్శలు ఎదుర్కుంది. బిడ్డకు తండ్రి ఎవరో చెప్పమని ప్రశ్నించినా ఇన్నాళ్లు దానికి సమాధానం చెప్పకుండా స్కిప్ కొట్టింది. Also Read - ఓటీటీలో మన లేడీ ఓరియెంటెడ్ చిత్రాల హవా కేవలం బిడ్డ ఫోటోని మాత్రమే చూసి సంబర పండండి..భర్త వివరాలు ఎందుకంటూ మౌనం వహించింది. కానీ ఇంతకాలం మౌనంగా ఉన్నా ఇప్పుడు ఓపెన్ కాక తప్పలేదు. సోషల్ మీడియాలో అభిమానులతో ఇంటరాక్ట్ అయిన అమ్మడు భర్త ఎవరో చెప్పేసింది. గతంలో `డేట్ నైట్` అంటూ ఓ వ్యక్తితో ఉన్న ఫోటోలు షేర్ చేసిన సంగతి తెలిసిందే. కానీ అతనే నా భర్త అని చెప్పలేదు. దీంతో అతను ఎవరు? ఇలియానా పక్కన ఎందుకంత క్లోజ్ గా ఉన్నాడు? అని కొత్త సందేహం మొదలైంది. ఇతను స్నేహితుడా? భర్త అని రకరకాల సందేహాలు తెరపైకి వచ్చాయి. తాజాగా వాటన్నింటకి తెర దించుతూ అతనే నాభర్త అని ప్రకటించింది. మీ సింగిల్ పేరెంటింగ్ ఎలా ఉంది? అంటే నేను సింగిల్ కాదు.. నా కుమారుడు తండ్రి ఇతడే అని చెప్పింది. కానీ అతడి వివరాలు మాత్రం ఇంకా గోప్యంగానే ఉంచింది.

# అర్జున్ రెడ్డికి యానిమల్ కి తేడా అదే..!

హిందీతో పాటుగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం 5 భాషల్లో గ్రాండ్ గా రిలీజ్ అవుతున్న ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా సందీప్ రెడ్డి వంగా మీడియా ముందుకు వచ్చారు. By: Tupaki Desk | 25 Nov 2023 8:02 PM అర్జున్ రెడ్డితో అదరగొట్టి అదే సినిమాను కబీర్ సింగ్ అంటూ బాలీవుడ్ లో కూడా తీసి సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు సందీప్ వంగ బాలీవుడ్ స్టార్ హీరో రణ్ బీర్ కపూర్ తో చేసిన సినిమా యానిమల్. వైల్డ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా రాబోతున్న ఈ సినిమా ట్రైలర్ రీసెంట్ గా రిలీజై సూపర్ బజ్ ఏర్పరచుకుంది. రండ్రి కొడుకుల ఎమోషనల్ కథ అయినా ఇది సందీప్ వంగా మార్క్ వైల్డ్ అటెంప్ట్ తో వస్తుందని తెలుస్తుంది. రణ్ బీర్ కపూర్ కి జోడీగా రష్మిక మందన్న నటించిన ఈ సినిమా డిసెంబర్ 1న రిలీజ్ అవుతుంది. హిందీతో పాటుగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం 5 భాషల్లో గ్రాండ్ గా రిలీజ్ అవుతున్న ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా సందీప్ రెడ్డి వంగా మీడియా ముందుకు వచ్చారు. సినిమా గురించి ఆసక్తికరమైన విషయాలను ఆయన పంచుకున్నారు. Also Read – ఓటీటీలో మన లేడీ ఓరియెంటెడ్ చిత్రాల హవా తొలి చిత్రం అర్జున్ రెడ్డిలో ఒక అమ్మాయి అబ్బాయి ప్రేమకథ కనిపించింది. యానిమల్ ట్రైలర్ చూస్తే ఇది తండ్రి కొడుకుల ప్రేమ కథ అనిపిస్తుందనే ప్రశ్నకు సమాధానంగా అవునండీ ఒక విధంగా ఈ సినిమాను తండ్రి కొడుకుల ప్రేమకథగా అనుకోవచ్చు. ప్రైమరీ స్టోరీ అదే. ఒక వ్యక్తి కుటుంబం కోసం ఎంత దూరం వెళ్తాడనేది కథ యొక్క సారాంశం అని అన్నారు. అర్జున్ రెడ్డి పాత్రలో చాలా కోపం ఉంటుంది. యానిమల్ లో రణ్‌బీర్ పాత్రలో కూడా ఆ ఛాయలు కనిపిస్తున్నాయి. పాత్రలు పరంగా అర్జున్ రెడ్డికి యానిమల్ కి సిమిలారిటీస్ ఉన్నాయా అనే ప్రశ్నకు ఆన్సర్ ఇస్తూ.. ఇద్దరూ చాలా నిజాయితీ ఉన్న వ్యక్తులు. అదొక్కటే కామన్ ఫ్యాక్టర్. అర్జున్ రెడ్డి కోపం వస్తే కంట్రోల్ చేయలేని పాత్ర. యానిమల్ పాత్రకు మాత్రం సామాన్యంగా అందరి వ్యక్తులకు ఉండే కోపమే ఉంటుంది. అర్జున్ రెడ్డి, యానిమల్.. ఈ రెండూ కూడా క్యారెక్టర్ బేస్డ్ సినిమాలే. అదొక సిమిలారిటీగా చెప్పొచ్చు. ఇది తప్పించి కథ, పాత్ర కంప్లీట్ డిఫరెంట్ గా ఉంటాయని అన్నారు సందీప్ వంగ. Also Read – రేపు మొత్తం మారబోతుంది.. రౌడీ స్టార్ సస్పెన్స్ మీ చిత్రాలలో హీరో పాత్రని తీవ్రమైన ఎమోషన్, ఇంటెన్స్ తో డిజైన్ చేయడానికి కారణం ఏంటని ప్రశ్న అడగ్గా.. అర్జున్ రెడ్డి విషయానికి వస్తే.. ప్రేమ విషయంలో చాలా నిజాయితీగా ఉండే పాత్ర. అలాంటిది ప్రేమ దూరమైనపుడు సహజంగానే ఇంటెన్స్ ఎమోషన్ ఉంటుంది. యానిమల్ లో తండ్రి కోసం ఏదైనా చేయగలిగే ఓ కొడుకు పాత్రని రాసుకున్నపుడు.. అతని ఎమోషనల్ కోషెంట్ సహజంగానే హై ఉంటుందని అన్నారు. ఎమోషనల్ గా హై ఉన్న వాళ్ళే అలా చేయగలుగుతారు కావాలని చేసింది కాదని సందీప్ అన్నారు. Also Read – యానిమల్ : హీరో కంటే భారీగా కనిపించాలని 4 నెలలు..! ట్రైలర్ చూస్తే ఎమోషన్ చాలా కనిపిస్తోంది. ఆ ఎమోషన్ ని వైలెన్స్ డామినేట్ చేస్తుందా? ఇందులో ఎమోషన్, వైలెన్స్ ఏది ఎక్కువ వుంటుంది అన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ.. ఎమోషన్, వైలెన్స్ అన్నీ సరిగ్గా బ్యాలెన్స్ చేశాననే అనుకుంటున్నాను చూసి మీరు చెప్పాలని అన్నారు.



## హీరోయిన్ తో డేటింగ్ పై చైతూ

# క్లారిటీ ఇదే! నాగ చైతన్య ప్రస్తుతం

'దూత' వెబ్ సిరీస్ ప్రమోషన్స్ తో బిజీగా ఉన్నాడు. By: Tupaki Desk | 25 Nov 2023 12:12 PM సమంతతో విడాకుల అనంతరం నాగ చైతన్య మరో హీరోయిన్ తో డేటింగ్ చేస్తున్నారంటూ గత కొద్ది కాలంగా వార్తలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. అంతేకాదు త్వరలోనే ఆ హీరోయిన్ ని చైతూ పెళ్లి కూడా చేసుకోబోతున్నట్లు న్యూస్ వచ్చింది. తాజాగా ఇదే విషయమై రియాక్ట్ అయిన చైతూ ఓ ఇంటర్వ్యూలో క్లియర్ కట్ గా క్లారిటీ ఇచ్చారు. నాగ చైతన్య ప్రస్తుతం 'దూత' వెబ్ సిరీస్ ప్రమోషన్స్ తో బిజీగా ఉన్నాడు. ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో హీరోయిన్ తో డేటింగ్ న్యూస్ పై రియాక్ట్ అవుతూ.. తనపై ఎన్ని రూమర్స్ వచ్చిన పర్లేదు అన్నట్లు నవ్వేశారు. అంతేకాదు హీరోయిన్ తో లింకులు పెడుతూ తనపై వచ్చిన వార్తలను తాను ఏమాత్రం పట్టించుకోనని, ఇలాంటి వాటి గురించి ఏం చెప్పినా, ఎంత చెప్పినా ఆ రూమర్స్ ఆగవని నాగచైతన్య అన్నారు. Also Read – ఓటీటీలో మన లేడీ ఓరియెంటెడ్ చిత్రాల హవా అంతేకాకుండా ప్రస్తుతం పర్సనల్ స్పేస్ లో తను చాలా హ్యాపీగా ఉన్నానని, ఏదైనా చెప్పాల్సిన విషయం ఉంటే తానే అందరితో చెబుతానంటూ క్లారిటీ ఇచ్చారు. దీంతో చైతూ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. సామ్ తో డివోర్స్ తర్వాత చైతూ హీరోయిన్ శోభిత ధూళిపాళ్లతో రిలేషన్ షిప్ లో ఉన్నాడంటూ వార్తలు వచ్చాయి. అందుకు కారణం శోభితతో చైతు క్లోజ్ గా ఉన్న ఫోటోలు, వీడియోలు కొన్ని బయటికి రావడం. దానికి తోడు ఓ హోటల్లో శోభిత బర్త్ డే ని చైతు స్వయంగా సెలబ్రేట్ చేశారు. దాంతో ఈ ఇద్దరూ డేటింగ్ లో ఉన్నారనే వార్తలు ఊపందుకున్నాయి. కానీ తాజాగా చైతూ చేసిన కామెంట్స్ చూస్తే అలాంటిది ఏమీ లేదని అర్థ



మవుతుంది. ఇక 'దూత'' సీరిస్ విషయానికొస్తే, ఓటీటీ రంగంలోకి ఎంట్రీ ఇస్తూ నాగ చైతన్య నటిస్తున్న ఫస్ట్ వెబ్ సిరీస్ ఇది. ఇష్క్, మనం వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన విక్రమ్ కె కుమార్ ఈ సిరీస్ ని డైరెక్ట్ చేస్తున్నారు. ఇందులో చైతూ జర్నలిస్టుగా నటించారు. తాజాగా విడుదలైన ట్రైలర్ మంచి రెస్పాన్స్ అందుకుంది. క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ గా రూపొందిన ఈ వెబ్ సిరీస్ డిసెంబర్ 1న అమెజాన్ ప్రైమ్ ఓటీటిలో విడుదల కానుంది. తెలుగుతోపాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ వెబ్ సిరీస్ అందుబాటులోకి రానుంది.

# ఎన్టీఆర్.. షాక్ ఇస్తున్న బడ్జెట్ లెక్కలు!

ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత గ్లోబల్ స్టార్ ఇమేజ్ ను సొంతం చేసుకున్న జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో దేవర సినిమాని పాన్ ఇండియా స్థాయిలో చేస్తున్నారు.ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత గ్లోబల్ స్టార్ ఇమేజ్ ను సొంతం చేసుకున్న జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో దేవర సినిమాని పాన్ ఇండియా స్థాయిలో చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నట్లు ఇప్పటికే కొరటాల శివ క్లారిటీ ఇచ్చారు. కంప్లీట్ ఫిక్షనల్ కథతో పీరియాడికల్ జోనర్ లో ఈ మూవీని కొరటాల శివ సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఏకంగా 300 కోట్ల రూపాయల భారీ బడ్జెట్ తో సినిమాని నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. దీని తర్వాత బాలీవుడ్ లో వార్ 2 సినిమాలో తారక్ నటించబోతున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ అయింది. Also Read – ఓటీటీలో మన లేడీ ఓరియెంటెడ్ చిత్రాల హవా హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ లీడ్ రోల్ లో మల్టీస్టారర్ గా ఈ మూవీ తెరకెక్కుతోంది. వారు టూ లో నెగెటివ్ సైడ్స్ ఉన్న పాత్రలో జూనియర్ ఎన్టీఆర్ కనిపించబోతున్నట్లు సమాచారం. ఈ సినిమాని ఏకంగా 500 కోట్ల రూపాయల భారీ బడ్జెట్ తో యష్ రాజ్ ఫిలిమ్స్ ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కుతూ ఉండటం విశేషం. దీని తర్వాత వచ్చే ఏడాది ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ లో భారీ బడ్జెట్ సినిమాని జూనియర్ ఎన్టీఆర్ చేయబోతున్నారు.



## కెరీర్ తొలినాళ్లలో ఎదురైన బాధాకరమైన
# అనుభవం గురించి వెల్లడించిన షమీ

**వరల్డ్ కప్ లో బ్యాట్స్ మన్లకు సింహస్వప్నంలా షమీ**

**టోర్నీలో అత్యధిక వికెట్ల వీరుడిగా ఉన్న బెంగాల్ పేసర్**

**షమీ సొంత రాష్ట్రం ఉత్తరప్రదేశ్**

**దిగ్భ్రాంతికర సంఘటనతో సొంత రాష్ట్రం వదిలి వెళ్లిన షమీ**



టీమిండియా పేసర్ మహ్మద్ షమీ వరల్డ్ కప్ లో చేసిన బౌలింగ్ ప్రదర్శన గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ మెగా టోర్నీలో అత్యధిక వికెట్ల వీరుడు షమీనే. వరల్డ్ కప్ లోకి లేటుగా ఎంట్రీ ఇచ్చినా, నిప్పులు చెరిగే బౌలింగ్ ప్రదర్శనతో హేమాహేమీ బ్యాట్స్ మన్లను పెవిలియన్ కు తిప్పి పంపాడు.
గత కొంతకాలంగా నిలకడగా రాణిస్తున్న షమీ... కెరీర్ తొలినాళ్లలో ఎంతటి చేదు అనుభవాన్ని ఎదుర్కొన్నాడో తెలిస్తే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. వాస్తవానికి మహ్మద్ షమీ ఉత్తరప్రదేశ్ కు చెందినవాడు. అయితే ఓ సంఘటన కారణంగా బెంగాల్ తరఫున దేశవాళీ క్రికెట్ ఆడాల్సి వచ్చింది. సొంత రాష్ట్రాన్ని వదిలిపెట్టి ఎందుకు రావాల్సి వచ్చిందనేది షమీ తాజాగా ఓ కార్యక్రమంలో వెల్లడించాడు. "కెరీర్ మొదట్లో ఉత్తరప్రదేశ్ రంజీ టీమ్ సెలక్షన్స్ కు రెండు సార్లు వెళ్లాను. నా బౌలింగ్ బాగానే ఉందని చెప్పేవారు... కానీ టీమ్ లో మాత్రం చోటిచ్చేవాళ్లు కాదు. దాంతో నా సోదరుడు అప్పటి యూపీ క్రికెట్ సంఘం చీఫ్ వద్దకు నన్ను తీసుకెళ్లాడు. నా సోదరుడ్ని ఎందుకు సెలెక్ట్ చేయడం లేదు అని అతడ్ని అడిగాడు. అందుకు ఆ క్రికెట్ సంఘం చీఫ్ చెప్పిన సమాధానం మమ్మల్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. "నేను కూర్చున్న కుర్చీని కదపగలిగితే మీ బ్రదర్ సెలెక్ట్ అయినట్టే... అతడి కెరీర్ బాగుంటుంది... నా కుర్చీని కదపలేకపోతే... ఇక అంతే సంగతులు" అని ఆ చీఫ్ అన్నాడు. దాంతో నా సోదరుడికి బాగా కోపం వచ్చింది. "కుర్చీని కదపడం కాదు... ఎత్తి కిందపడవేయగల బలవంతుడ్ని కూడా... మా వాడిలో ప్రతిభ ఉందనుకుంటే సెలెక్ట్ చేయండి... లేకపోతే లేదు" అని గట్టిగా మాట్లాడాడు. అందుకు ఆ చీఫ్ బదులిస్తూ... "ఇక్కడ బలవంతులకు స్థానం లేదు... బలంగా ఉండేవాళ్లు ఇక్కడ పనికిరారు" అన్నాడు. దాంతో ఇద్దరం బయటికి వచ్చేశాం. నా దరఖాస్తు ఫారంను నా సోదరుడు అక్కడికక్కడే చించివేశాడు. ఇకపై నువ్వు ఎప్పటికీ ఉత్తరప్రదేశ్ జట్టుకు ఆడొద్దు అని స్పష్టం చేశాడు. ఆ తర్వాత నుంచి నేను బెంగాల్ టీమ్ తరఫున ఆడడం మొదలుపెట్టాను" అంటూ షమీ వివరించాడు. 33 ఏళ్ల షమీ తన కెరీర్ లోనే ప్రస్తుతం అత్యుత్తమంగా బౌలింగ్ చేస్తున్నాడు. షమీ ఇప్పటివరకు 64 టెస్టులాడి 229 వికెట్లు, 101 వన్డేల్లో 195 వికెట్లు తీశాడు. 23 అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ల్లో 24 వికెట్లు పడగొట్టాడు.

## ప్రపంచ కప్ ఎలెవన్ లో ధోనీకి చోటులేదట..
# లిస్టులో ఎవరున్నారంటే..!

**ధోనీకి షాక్ ఇచ్చిన ఫాక్స్ క్రికెట్.. కెప్టెన్ గా పాంటింగ్ పేరు**

**ప్రపంచకప్ లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన ఆటగాళ్లతో టీమ్**

**వికెట్ కీపర్ గా కుమార సంగక్కర బెస్ట్ అంటున్న ఫాక్స్ క్రికెట్**



వన్డే ప్రపంచకప్ క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఆటగాళ్లతో ఆస్ట్రేలియాకు చెందిన 'ఫాక్స్ క్రికెట్' ఓ జట్టును కూర్పు చేసింది. తన ఆల్ టైమ్ ప్రపంచకప్ ఎలెవన్ జట్టును తాజాగా ప్రకటించింది. అత్యుత్తమ కెప్టెన్ గా పేరొందిన టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీకి ఈ జట్టులో చోటివ్వలేదు. కెప్టెన్ గా రికీ పాంటింగ్, వికెట్ కీపర్ గా శ్రీలంక ఆటగాడు కుమార సంగక్కరలను జట్టులో చేర్చింది. ఇందులో అత్యధికంగా ఆస్ట్రేలియా ఆటగాళ్లు నలుగురికి చోటు దక్కగా.. భారత్ నుంచి దిగ్గజ ఆటగాడు సచిన్, కోహ్లి, రోహిత్ శర్మలకు ప్రపంచకప్ ఎలెవన్ లో చోటుదక్కింది. రికీ పాంటింగ్ నేతృత్వంలో ఆస్ట్రేలియా జట్టు 2003, 2007 లలో వన్డే ప్రపంచకప్ ను గెలుచుకున్న విషయం తెలిసిందే. అందుకే ప్రపంచకప్ ఎలెవన్ కు పాంటింగ్ ను కెప్టెన్ గా ప్రకటించినట్లు ఫాక్స్ క్రికెట్ తెలిపింది.

## అండర్-19 ఆసియా కప్ కు భారత జట్టు ఎంపిక...
# ఇద్దరు హైదరాబాద్ కుర్రాళ్లకు చోటు

**డిసెంబరు 8 నుంచి అండర్-19 ఆసియా కప్**

**యూఏఈ వేదికగా ఈవెంట్**

**15 మందితో భారత కుర్రాళ్ల జట్టు ఎంపిక**

**హైదరాబాదీ క్రికెటర్లు అవనీశ్ రావు, మురుగన్ అభిషేక్ లకు స్థానం**




యూఏఈ వేదికగా డిసెంబరు 8 నుంచి 17వ తేదీ వరకు అండర్-19 ఆసియా కప్ జరగనుంది. ఈ ఈవెంట్ కోసం నేడు భారత కుర్రాళ్ల జట్టును ఎంపిక చేశారు. ఇందులో ఇద్దరు హైదరాబాదీలు కూడా ఉన్నారు. హైదరాబాద్ క్రికెట్ సంఘానికి చెందిన ఆరవెల్లి అవనీశ్ రావు, మురుగన్ అభిషేక్ కూడా జాతీయ అండర్-19 టీమ్ కు ఎంపికయ్యారు.
వీరు ఇటీవల నిర్వహించిన చాలెంజర్ ట్రోఫీ ద్వారా సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించారు. అవనీశ్ రావు వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ కాగా... మురుగన్ అభిషేక్ ఆల్ రౌండర్. వీరిద్దరూ నవంబరు 3 నుంచి 9 వరకు గువాహటిలో నిర్వహించిన అండర్-19 చాలెంజర్ ట్రోఫీలో సత్తా చాటారు.
కాగా, 15 మందితో అండర్-19 భారత జట్టును ప్రకటించిన సెలెక్టర్లు... ముగ్గురిని స్టాండ్ బై ఆటగాళ్లుగా ఎంపిక చేశారు. ఈ ముగ్గురు కూడా జట్టుతో పాటే ఉంటారు. వీరితో పాటు నలుగురు రిజర్వ్ ఆటగాళ్లను కూడా ఎంపిక చేశారు. అయితే వీరు జట్టుతో పాటు వెళ్లరు. ఎవరైనా ఆటగాడు గాయపడితే ఈ నలుగురిలోంచి ఎంపిక చేస్తారు. ఆసియా కప్ లో పాల్గొనే భారత అండర్-19 జట్టుకు ఉదయ్ సహారన్ (పంజాబ్) కెప్టెన్ గా వ్యవహరిస్తాడు.

**జట్టు వివరాలు...**

ఉదయ్ సహారన్ (కెప్టెన్), సౌమీ కుమార్ పాండే (వైస్ కెప్టెన్), ఆరవెల్లి అవనీశ్ రావు (వికెట్ కీపర్), మురుగన్ అభిషేక్, నమన్ తివారీ, అర్షిన్ కులకర్ణి, రాజ్ లింబానీ, ఆదర్శ్ సింగ్, ఆరాధ్య శుక్లా, రుద్ర మయూర్ పటేల్, ధనుష్ గౌడ, సచిన్ దాస్, ఇన్నేశ్ మహాజన్ (వికెట్ కీపర్), ప్రియాంశు మోలియా, ముషీర్ ఖాన్.

**ట్రావెలింగ్ స్టాండ్ బై ఆటగాళ్లు...**

ఎండీ అమన్, ప్రేమ్ దేవకర్, అన్ష్ గోసాయ్

అదనపు రిజర్వ్ ఆటగాళ్లు...

పి.విఘ్నేశ్, కిరణ్ చోర్మలే, దిగ్విజయ్ పాటిల్, జయంత్ గోయత్కాగా, ఆసియా కప్ లో ఆడే భారత అండర్-19 జట్టుకు ఎంపికైన హైదరాబాద్ క్రికెటర్లు అవనీశ్ రావు, మురుగన్ అభిషేక్ లకు హైదరాబాద్ క్రికెట్ సంఘం అధ్యక్షుడు జగన్ మోహన్ రావు అర్శినపల్లి అభినందనలు తెలిపారు. వారిద్దరూ టోర్నీలో రాణించాలని ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు. భారత జట్టుకు ఎంపికయ్యేందుకు వారిద్దరూ అర్హులేనని కొనియాడారు.

# ఫాస్ట్ బౌలింగ్ ఎదుర్కోవడం కంటే కబడ్డీ ఆడడం చాలా కష్టం: రవిశాస్త్రి

**డిసెంబరు 2 నుంచి దేశంలో ప్రొ కబడ్డీ తాజా సీజన్**

**తొలి మ్యాచ్ లో తెలుగు టైటాన్స్ తో గుజరాత్ జెయింట్స్ ఢీ**

**ప్రొ కబడ్డీ ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొన్న రవిశాస్త్రి**

**కబడ్డీ ఆడాలంటే దమ్ముండాలని వెల్లడి**

**ఎంతో ఫిట్ గా ఉంటే తప్ప కబడ్డీ ఆడలేరని స్పష్టీకరణ**



భారత్ లో త్వరలో ప్రొ కబడ్డీ తాజా సీజన్ ప్రారంభం కానుంది. డిసెంబరు 2న జరిగే సీజన్ తొలి మ్యాచ్ లో తెలుగు టైటాన్స్, గుజరాత్ జెయింట్స్ తలపడనున్నాయి. కాగా, ప్రొ కబడ్డీ కోసం భారత క్రికెట్ దిగ్గజం రవిశాస్త్రి కూడా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఓ ప్రమోషన్ ఈవెంట్ లో ఆయన మాట్లాడుతూ, కబడ్డీ ఆడడం కంటే ఫాస్ట్ బౌలింగ్ ను ఎదుర్కోవడమే సులభం అని వెల్లడించారు. కబడ్డీ ఆడాలంటే దమ్ముండాలని అభిప్రాయపడ్డారు. ఎంతో ఫిట్ గా ఉంటే తప్ప కబడ్డీ ఆడలేరని తెలిపాడు. తాను కూడా చిన్నప్పుడు ముంబయి వీధుల్లో కబడ్డీ ఆడానని రవిశాస్త్రి గుర్తు చేసుకున్నారు. తాము ఆడుతుంటే కాలనీలో అందరూ చూసేవాళ్లని చెప్పారు. ఇప్పుడు కబడ్డీని ప్రపంచవ్యాప్తంగా ఇష్టపడుతున్నారని, ఎక్కడో ఉన్న న్యూజిలాండ్, పోలెండ్ దేశాల్లో కూడా కబడ్డీకి ప్రజాదరణ లభిస్తోందని, ఆ దేశాల్లో కబడ్డీ ఆడడం తాను చూశానని తెలిపారు.


## అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన
# పాకిస్థాన్ ఆల్ రౌండర్

**రిటైర్మెంట్ ప్రకటించిన ఇమాద్ వసీమ్.. ఎక్స్ వేదికగా ప్రకటన**

**పీసీబీకి ధన్యవాదాలు తెలిపిన ఇమాద్**

**వన్డే, టీ20 కలిపి 121 మ్యాచ్‌ల్లో పాక్‌కు ప్రాతినిధ్యం**

పాకిస్థాన్ ఆల్ రౌండర్ ఇమాద్ వసీం అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ మేరకు శుక్రవారం తన రిటైర్మెంట్‌ను 'ఎక్స్' వేదికగా ప్రకటించాడు. '' ఈ మధ్య నా అంతర్జాతీయ క్రికెట్ గురించి ఆలోచించుకున్నాను. వీడ్కోలు పలికేందుకు ఇదే తగిన సమయమని నిర్ణయించుకున్నాను. వన్డే, టీ20 ఫార్మాట్‌లో ఆడిన 121 మ్యాచ్‌లలో ప్రతి ఒక్కటి నా కలలను సాకారం చేశాయి. పాకిస్థాన్ క్రికెట్ కోచ్‌లు, నాయకత్వంతో ముందుకు వెళ్లాల్సిన సమయం ఇది. ఇందులో భాగస్వామ్యం అయ్యే ప్రతి ఒక్కరూ గెలవాలని కోరుకుంటున్నాను. పాక్ జట్టు రాణించడం కోసం నేను ఎదురు చూస్తుంటాను'' ఎక్స్‌లో ఇమాద్ రాసుకొచ్చాడు.పాకిస్థాన్‌కు ప్రాతినిధ్యం వహించడం నిజంగా గౌరవంగా ఉందని, ఏళ్లపాటు మద్దతు ఇచ్చిన పీసీబీకి కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నాడు. అయితే అంతర్జాతీయేతర ఆటగాడిగా తన క్రికెట్ కెరియర్‌పై దృష్టి సారిస్తానని ఇమాద్ చెప్పాడు. కాగా ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ అయిన ఇమాద్ 55 వన్డేల్లో 42.86 సగటుతో 986 పరుగులు చేశాడు. లెఫ్ట్ హ్యాండ్ స్పిన్‌తో 44 వికెట్లు కూడా పడగొట్టాడు. ఇక 66 టీ20ల్లో 486 పరుగులు, 65 వికెట్లు తీశాడు. కాగా ఈ ఏడాది ఏప్రిల్‌లో రావల్పిండి వేదికగా న్యూజిలాండ్‌పై ఆడిన టీ20 చివరి అంతర్జాతీయ మ్యాచ్‌గా ఉంది. కాగా మే 2015లో జింబాబ్‌పై టీ20 మ్యాచ్‌తో ఇమాద్ అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ మొదలైంది.




## ఆస్ట్రేలియాలో భారతీయ యువకుడిపై దాడి..
# మెడికల్లీ ఇన్‌డ్యూస్డ్ కోమాలో బాధితుడు

**యూనివర్సిటీ ఆఫ్ టాస్మేనియాలో మాస్టర్స్ చేస్తున్న బాధిత యువకుడు**

**నవంబర్ 5 తెల్లవారుజామున దాడి**

**తీవ్ర గాయాలతో ఆసుపత్రిపాలైన యువకుడికి బ్రెయిన్ సర్జరీ**

**నిందితుడికి మెజిస్ట్రేట్ బెయిల్**




ఆస్ట్రేలియాలో జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడ్డ ఓ భారత సంతతి విద్యార్థిని వైద్యులు మెడికల్లీ ఇన్‌డ్యూస్డ్ కోమాలో పెట్టారు. బాధిత యువకుడు యూనివర్సిటీ ఆఫ్ టాస్మేనియాలో మాస్టర్స్ చేస్తున్నాడు. ఈ నెల 5న ఉదయం 4.20 గంటలకు భారతీయ యువకుడిపై దాడి జరిగింది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డ యువకుడికి మెదడు శస్త్రచికిత్స కూడా చేయాల్సి వచ్చింది. అతడి కుడి ఊపిరితిత్తులకు బలమైన గాయమైనట్టు వైద్యులు తెలిపారు.
దాడి జరిగిన రోజునే నిందితుడు బెంజమిన్ డాడ్జ్ కాలిన్స్‌ను (25) కస్టడీలోకి తీసుకున్న పోలీసులు అతడిపై క్రిమినల్ కోడ్ అసాల్ట్ నేరం కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడికి గరిష్ఠంగా 21 ఏళ్ల పాటు శిక్ష పడే అవకాశం ఉంది. అయితే, ఇది జాత్యాహంకారంతో చేసిన దాడిగా భావించేందుకు అధారాలేవీ లభ్యం కాలేదని పోలీసులు తెలిపారు. మరోవైపు, కోలిన్స్‌కు మెజిస్ట్రేట్ బెయిల్ జారీ అయ్యింది. డిసెంబర్ 4న మరోసారి కోర్టు ముందుకు హాజరుకానున్నాడు.

# మళ్లీ ముంబైకి స్టార్ ఆల్‌రౌండర్!

**అరంగేట్ర టోర్నీలోనే గుజరాత్‌కు కప్ అందించిపెట్టిన హార్దిక్‌పాండ్యా**

**రూ. 15 కోట్లకు పాండ్యాను సొంతం చేసుకునేందుకు ముంబై స్కెచ్**

అదే జరిగితే ఐపీఎల్ ట్రేడ్ విండో చరిత్రలోనే అతిపెద్ద ఆటగాళ్ల బదిలీ ఐపీఎల్‌లో అరంగేట్రంలోనే గుజరాత్ టైటాన్స్‌కు టైటిల్ అందించిపెట్టిన టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కెప్టెన్సీతోపాటు జట్టును కూడా విడిచిపెట్టేస్తున్నాడా? తిరిగి ముంబై ఇండియన్స్‌కు వచ్చేస్తున్నాడా? క్రికెట్ వర్గాల్లో ఇప్పుడిదే చర్చ జోరుగా సాగుతోంది. రూ. 15 కోట్లతో పాండ్యాను తిరిగి సొంతం చేసుకునేందుకు ముంబై ఇండియన్స్ రంగం సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. డిసెంబరు 9న జరగనున్న వేలంలో పాండ్యాను తిరిగి సొంతం చేసుకోబోతున్నట్టు వార్తలు బయటకు వచ్చాయి.ఈ నెల 26లోపు ఐపీఎల్ జట్లు తమ రిటైన్ ఆటగాళ్ల జాబితాను సమర్పించాల్సి ఉంటుంది. డిసెంబరు 9 నుంచి వేలం ప్రారంభం అవుతుంది.

## వరల్డ్ కప్ ఫైనల్లో ఓడిపోయిన
# టీమిండియా ఆటగాళ్లకు కపిల్ దేవ్ సందేశం

**కప్ గెలవలేకపోయినా అద్భుతంగా ఆడారంటూ భారత ఆటగాళ్లకి మాజీ దిగ్గజం ప్రశంస**

టీమిండియా ఇంత బాగా ఆడినా కప్ రాకపోవడం నిరాశ, నిరుత్సాహానికి గురి చేసిందని వెల్లడి

పొరపాట్ల నుంచి నేర్చుకుని ఇంకా మెరుగ్గా రాణిస్తామని ఆశాభావం వ్యక్తం చేసిన కపిల్ దేవ్



వరల్డ్ కప్ 2023 ఫైనల్ మ్యాచ్‌లో ఓటమి భారత క్రికెట్ అభిమానులను ఇంకా వెంటాడుతూనే ఉంది. సెమీఫైనల్ వరకు అన్ని మ్యాచ్‌లను అద్భుతంగా గెలిచిన టీమిండియా ఫైనల్లో భంగపాటుకు గురవ్వడాన్ని మరచిపోలేకపోతున్నారు. ఇక టీమిండియా ఆటగాళ్లు మరింత ఎక్కువ బాధను అనుభవిస్తుంటారనడంలో ఎలాంటి సందేహం లేదు. 1983లో భారత్‌కు మొట్టమొదటి వరల్డ్ కప్‌ను అందించిన నాటి జట్టు కెప్టెన్ కపిల్ దేవ్ టీమిండియా ఆటగాళ్లకు ఓదార్పునిస్తూ ప్రత్యేక సందేశాన్ని ఇచ్చాడు.
"క్షమించండి, నేటి క్రికెటర్లు వరల్డ్ కప్‌ను గెలవలేకపోయారు. కానీ టోర్నీలో చాలా బాగా ఆడారు. గెలుపే సర్వస్వమని మన మనసుల్లో ఉంటుందని నాకు తెలుసు. కానీ ఆడిన విధానం మరింత ముఖ్యం. ఇతర జట్ల ఆటగాళ్లు కూడా ఇక్కడికి వచ్చి ఆడారు. చివరి రోజున వాళ్లు మరింత మెరుగైన ప్రదర్శన చేశారు. దానిని మనం గౌరవించాలి. టీమిండియా ఆటగాళ్లు ఇంత బాగా ఆడినా ట్రోఫీని గెలవలేకపోవడం నన్ను నిరాశ, నిరుత్సాహానికి గురిచేసింది. అయితే ఇది అంతగా పట్టించుకోవాల్సిన విషయం కాదు. ఈసారి మనం అర్థం చేసుకోలేకపోయిన పొరపాట్ల నుంచి నేర్చుకుని ఇంకా మెరుగ్గా రాణిస్తామని ఆశిద్దాం. మనం ఆ పయనంలోనే ఉన్నాం'' అంటూ కపిల్ దేవ్ సందేశమిచ్చాడని 'స్పోర్ట్‌స్టార్' పేర్కొంది.
కాగా వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 240 పరుగులకు ఆలౌట్ అయ్యింది. కెప్టెన్ రోహిత్ శర్మ(47), విరాట్ కోహ్లి (54), కేఎల్ రాహుల్ (66) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్ (3/55) చెలరేగి ఆడాడు. ఇక కెప్టెన్ పాట్ కమిన్స్ (2/34), జోష్ హేజిల్‌వుడ్ (2/60), ఆడమ్ జంపా, గ్లెన్ మాక్స్‌వెల్ చెరో వికెట్ తీసి భారత్‌ను కట్టడి చేశారు. ఇక 241 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా సునాయాసంగా ఛేదించింది. ట్రావిస్ హెడ్ (137), మార్నస్ లాబూషేన్(58) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం.
తెలంగాణ పాలిటిక్స్ 2023
08
ఆదివారం,
26,11,2023



# ఎస్సీ రిజర్వేషన్లలో మరో కదలిక

తెలంగాణ వీణ, హైదరాబాద్ : ఎస్సీ రిజర్వేషన్లలో సబ్ కేటగిరైజేషన్ ప్రక్రియలో భాగంగా మరో కదలిక వచ్చింది. ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఒక కమిటీని త్వరగా ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం కేబినెట్ సెక్రటరీ రాజీవ్ గౌబా, ఇతర సీనియర్ అధికారులను ఆదేశించారు. ఈ విషయాన్ని కొన్ని జాతీయ మీడియా సంస్థలు వెల్లడిరచాయి. తెలంగాణలో ప్రస్తుతం ఎన్నికల వేళ ఇటీవల హైదరాబాద్ లో జరిగిన ఓ సభలో ప్రధాని మోదీ దీనిపై హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటన చేసిన కొద్ది రోజులకే షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ కోసం కమిటీని నియమిస్తున్నట్లుగా ప్రధాని మోదీ అదేశాలు ఇచ్చారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) గత 30 ఏళ్లుగా పోరాడుతోంది. దీన్ని మందక్రిష్ణ మాదిక స్థాపించారు. గత మూడు దశాబ్దాలుగా జరిగిన ప్రతి పోరాటంలో బీజేపీ వారికి అండగా నిలుస్తోందని ఇటీవల తెలంగాణలో హైదరాబాద్ లో జరిగిన సభలో మోదీ అన్నారు. ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పరిష్కరించడానికి తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. మాదిగలకు సాధికారత కల్పించడానికి ఓ కమిటీని త్వరలో ఏర్పాటు చేస్తామని అప్పుడు హామీ ఇచ్చారు. ఎమ్మా?ర్పీఎస్ పోరాటం న్యాయమైనదని తాము భావిస్తున్నట్లు చెప్పారు.మాదిగలు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని షెడ్యూల్డ్ కులాలలో (ఎస్సీ) ఎక్కువ భాగం ఉన్నారు. దీనివల్ల ఉద్యోగాలు సహా ఇతర విషయాల్లో రిజర్వేషన్లు, ఇతర బెనిఫిట్స్ తమకు అందడం లేదని వాదన వారిలో ఉంది. అందుకే ఎమ్మార్పీఎస్ గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతోం

# జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రేస్ పెద్దపీట

**100 కోట్లతో జర్నలిస్టుల సంక్షేమ నిధి ఏర్పాటు**
**జగిత్యాల కాంగ్రెస్ అభ్యర్ధి జీవన్ రెడ్డి**

తెలంగాణ వీణ, జగిత్యాల : ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు అండగా ఉండి,వారి సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పెద్ద పీట వేస్తుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ, జగిత్యాల అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.శనివారం జగిత్యాలలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వార్త సేకరణ చేశారని,అలాగె అవినీతి, అక్రమాలను వెలికితీస్తూ ప్రభుత్వాలకు, ప్రజలకు అనుసంధానంగా పనిచేస్తున్న వారి సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు.100 కోట్లతో జర్నలిస్టుల సంక్షేమనిధిని ఏర్పాటు చేస్తామని సుదీర్ఘ కాలంగా పెండిరగులో ఉన్న హైదరాబాద్ ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తామన్నారు.అర్హులైన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు జిల్లాల వారిగా ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని, మృతి చెందిన జర్నలిస్ట్ కుటుంబాలకు రూ.5 లక్షల నగదు అందజేస్తామన్నారు.రిటైర్డ్ అయిన జర్నలిస్టుల కు పెన్షన్ సదుపాయం, జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ను జర్నలిస్ట్ కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం అందేలా హెల్త్ కార్డులు జారీ తదితర సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అందిస్తామని
జీవన్ రెడ్డి తెలిపారు.

**జర్నలిస్టులకు అండగా కాంగ్రెస్ మేనిఫెస్టో**
**జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కిషన్ రెడ్డి**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు, వారి కుటుంబాలను అదుకునేవిధంగా ఉందని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి అన్నారు. గతంలో ఏ రాజకీయ పార్టీ జర్నలిస్టుల సంక్షేమాన్ని పట్టినీచుకోలేదని తెలిపారు. జగిత్యాలలో శనివారం కిషన్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమాన్ని కాంక్షించి కాంగ్రెసు పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టదాన్ని అభినందిస్తున్నానని చెప్పారు. ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, సంక్షేమ నిధి ఏర్పాటు, పెన్షన్ సౌకర్యం, మృతి చెందిన కుటుంబాలకు 5 లక్షలు అందజేయడం వంటి స్కీములు జర్నలిస్టులకు అండగా ఉంటాయని పేర్కొన్నారు.జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని దాన్ని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెసు పార్టీ అధికారంలోకి రాగానే జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలని అందుకు జీవన్ రెడ్డి కృషి చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ జర్నలిస్టుల సంక్షేమాన్ని కాంక్షించడం పట్ల కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మేనిఫెస్టో రూపకల్పన చేసిన రేవంత్ రెడ్డి, జీవన్ రెడ్డి, శ్రీధర్ బాబులను జె కిషన్ రెడ్డి అభినందించారు.

# అబద్దాల ఎంపీపీ నోరు అదుపులో పెట్టుకో

**బిఆర్ఎస్ పార్టీ మంథని మండల యూత్ అధ్యక్షుడు కొండ రవీందర్**

తెలంగాణ వీణ, మంథని : మంథని ఎంపీపీ నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని బిఆర్ఎస్ పార్టీ మంథని మండల యూత్ అధ్యక్షుడు కొండ రవీందర్ అన్నారు. శనివారం మంథనిలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజకీయంగా భూస్థాపితమైన కొండ శంకర్ ను చేరదీసి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షునిగా ఎంపీటీసీగా ఎంపీపీగా చేసి రాజకీయ జీవితాన్ని మళ్లీ అందించిన గొప్ప వ్యక్తి పుట్ట మధుకర్ కాదా అని ప్రశ్నించారు. కొండా శంకర్ ఆర్థికంగా చితికిపోయిన సమయంలో పుట్ట మధుకర్ తన సొంత డబ్బులతో ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేసి ఇవ్వడంతో పాటు పిల్లల ఉన్నత చదువుల కోసం లాప్టాప్ లు అందించిన మాట వాస్తవం కాదా అన్నారు.పుట్ట మధుకర్ తో ఆర్థిక సాయంతో పాటు,రాజకీయ లబ్ధి పొంది నేడు ఆయనపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. పుట్ట మధుకర్ తో తిరిగి తాను 15 ఎకరాలు అమ్ముకున్నానని ఎంపీపీ కొండా శంకర్ ప్రచారం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. విలోచవరం గ్రామంలో ఊరుకొల్పు చేస్తే రూపాయి సహాయం చేయని నువ్వు పుట్ట మధుకు ఖర్చు చేశావంటే ఎవరు నమ్మరు అన్నారు. 15 ఎకరాల భూమి అమ్ముకొని రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడిగా పెట్టుకున్న విషయం అందరికీ తెలుసు అన్నారు. ఊరికి ఐదు పైసలు సాయం చేయండి నీవు 15 ఎకరాలు అమ్మి పార్టీ కోసం ఖర్చు పెట్టానని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. విలోచవరం గ్రామంలో చెరుల పక్కన ఉన్న శిఖం భూములను కబ్జా చేసిన మాట వాస్తవం కాదా కబ్జా చేసిన భూములను గ్రామంలోని దళితులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఊరి కొలుపు కోసం ఎంపీపీగా అత్యున్నత పదవిలో ఉండి రూపాయి సాయం చేయలేదని ఉన్నారు గ్రామంలో ఉన్న ప్రజలు తలవో చేసి ఊరు కొలుపును ఘనంగా నిర్వహించుకున్నారని గుర్తు చేశారు. ఒక్క రూపాయి కూడా సాయం చేయకుండా పబ్బం గడిపిన మాట వాసం కాదా అన్నారు. అవినీతి అక్రమాలతో అబద్ధాలతో రాజకీయం జీవితం గడుపుతున్న కొండా శంకర్ వల్ల ఆయన ఇంటి పేరుతో ఉన్న మేము కూడా సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిరదన్నారు. మా ఇంటి పేరు కూడా కొండ అని చెబితే మమ్మల్ని కూడా అవినీతిపరులుగా ప్రజలు చూస్తారన్న భయం మాకు కలుగుతుందన్నారు. ఎంపీపీ కొండ శంకర్ విలోచావరం గ్రామంతో పాటు మండలంలోని ప్రజలందరికీ తెలుసునని ఇలాంటి చిల్లర మల్లర మాటలతో రాజకీయాలు చేస్తే సహించేది లేదన్నారు.మరి కొద్ది రోజుల్లో ఎంపీపీ కొండ శంకర్కు, కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు .ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు బడికల సది, ఆసిఫ్ ఖాన్, ఇర్ఫాన్, నాంపల్లి దేవయ్య ,రవీందర్ రెడ్డి లు ఉన్నారు.










# తెలంగాణాలో బీసీలు సీఎంలు కావాలి

తెలంగాణ వీణ, వికారాబాద్ : తాండూ ర్ లో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి నేమురు శంకర్ గౌడ్ తరపున ప్రచారం చేసారు. ఇంద్ర చౌక్ లో రోడ్ షోలో పవన్ కళ్యా ణ్ పాల్గొన్నారు.జనసేన బిజెపికి మద్దతు ఇవ్వడానికి ముఖ్య కార ణం బీసీలకు రాజ్యాధికారం ఇస్తున్నందున బీసీలు సీఎం సీఎం కావాలి. బీసీల నాయకత్వం ఉన్న తెలంగాణ రావాలి. ప్రధానమంత్రి నాయకత్వంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి. అన్యాయం జరు గుతే తిరగబడతామని అన్నారు. 2004 నుంచి నేమోరీ శంకర్ గౌడ్ మా ఎమ్మెల్యే అభ్యర్థి నాతో పోరాటంలో పాల్గొన్నారు. కేంద్రంలో బిజెపి సర్కార్ రావాలి. నాకు జన్మనిచ్చింది ఆంధ్ర అయినా పునర్జన్మనిచ్చింది తెలంగాణ తెలంగాణ రాష్ట్రానికి రుణపడి ఉంటాను. గద్దర్ అన్న మరణం నన్ను చాలా బాధించింది. శ్రీశైలం లో యురేనియం తవ్వకాలపై ఉద్యమం చేసాం. పవన్ నాగర్ కర్నూలు ప్రయాణం రద్దు చేసుకున్నారు. తాండూర్ సభ వేదిక నుంచి ప్రకటన చేసారు. నాగర్ కర్నూల్ అభ్యర్థి లక్ష్మణ్ గౌడ్ గెలిపించాలని పిలుపునిచ్చారు.

# నల్లచట్టాలు చేసి రైతులను మోసం చేస్తున్న మోడీ

తెలంగాణ వీణ, నిజామాబాద్ : నరేంద్ర మోడీ ప్రభుత్వానికి కేసీఆర్ అన్ని విధాలుగా సహకరిస్తున్నారని.. అక్కడ మోడీ.. ఇక్కడ కేసీఆర్ ఒకటే అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బోధన్‌లో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీ నల్లచట్టాలు చేసి రైతులను మోసం చేస్తున్నారన్నారు. ''నా పార్లమెంటు సభ్యత్వం రద్దు చేశారు.. నాకు ప్రభుత్వ ఇంటిని తొలగించారు'' అని అన్నారు. రాష్ట్రంలో దొరల పాలన కొనసాగుతోందని తెలిపారు. కాళేశ్వరం పేరుతో పెద్ద కుంభకోణం చేశారని మండిపడ్డారు. ధరణి పోర్టల్‌తో ఎమ్మెల్యేకు భూములు అప్పగిస్తున్నారని రాహుల్ ఆరోపించారు.రాహుల్ ఇంకా మాట్లాడుతూ... దొరలకు, ప్రజలకు మధ్య యుద్ధం జరుగుతోందన్నారు. కాళేశ్వరంలో లక్ష కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. పేదల కోసం కాంగ్రెస్ పోరాడుతుందని స్పష్టం చేశారు. మళ్ళీ అధకారంలోకి వేస్తే భూములు గుంజుకుంటారని విమర్శించారు. కేసీఆర్ చదువుకున్న పాఠశాల కాంగ్రెస్ పార్టీ కట్టిందే అని తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని ఐటీ సిటీ చేసింది కాంగ్రెస్ అని.. మెట్రో కాంగ్రెస్ హయంలోనే వచ్చిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఉన్న మంత్రులు దోపిడీదారులన్నారు. లిక్కర్ మాఫియా, భూదందా కేసీఆర్ కుటుంబంలో ఉందని దుయ్యబట్టారు. దళితబంధు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ దారి మళ్లించారని ఆరోపించారు.వచ్చేది ప్రజల ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. మొదటి క్యాబినెట్ మీటింగ్‌లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ ఏ బిల్లు పెట్టినా కేసీఆర్ మద్దుతు ఇచ్చారన్నారు. మూడు బిల్లులను తాను కళ్ళారా చూసినట్లు తెలిపారు. తెలంగణ తన సొంత ఇల్లు అని పేర్కొన్నారు. కేసీఆర్ మీద ఒక్క కేసు పెట్టలేదని.. కేసీఆర్‌కు బీజేపీ, కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని ఆరోపించారు. కేసీఆర్, బీజేపీని తరిమికొట్టాలని.. కేంద్రంలో బీజేపీని, మోడీని ఓడిరచాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ తెలంగాణలో, మోడీ ఢల్లీలో రాజ్యమేలుతున్నారని అన్నారు.



కారు టైరులు కాంగ్రెస్ పంచర్ చేసిందని.. బీఆర్ఎస్ గాలి తీశారని.. ఢల్లీకి వెళ్లి మోడీని పంచరు చేస్తానని స్పష్టం చేశారు. ప్రజల తెలంగాణ తెచ్చుకుందామని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు.

## తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో
# అభివృద్ధిపరంగా వెనుకబడిపోయింది



తన వాగ్దానాలను నిలుపుకోలేకపోయిన సీఎం కేసీఆర్ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్






తెలంగాణ వీణ హైదరాబాద్ : బీజేపీ పార్టీ అధికారంలో ఉన్న గుజరాత్తో సహా మిగతా అనేక రాష్ట్రాలు అభివృద్ధిలో దూసుకుపోతుంటే, బీఆర్ఎస్ పార్టీ పదేళ్లుగా అధికారంలో ఉన్నా కూడా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధిపరంగా వెనుకబడిపోయిందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రా రాజ్నాథ్ సింగ్ ఆరోపించారు. దేశ ప్రజలకు బీజేపీ ఇచ్చిన హామీలు కాశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామమందిర నిర్మాణం, త్రిబుల్ తలాఖ్ రద్దులను అమలు చేయగలిగామని, కానీ తెలంగాణాలో సీఎం కేసీఆర్ పదేళ్లుగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మాత్రం నెరవేర్చలేక చతికిల పడ్డారని ధ్వజమెత్తారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ కార్వాన్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీ అమర్సింగ్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ కార్వాన్ నియోజకవర్గంలో రోడ్ షో నిర్వహించారు. ప్రత్యేక వాహనంలో కేంద్రమంత్రి రాజ్నాథ్ సింగ్, అమర్సింగ్ లు ఓటర్లకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. గుడిమల్కాపూర్ చౌరస్తా వద్ద ప్రారంభమైన రోడ్ కార్వాన్ దర్బార్ మైసమ్మ దేవాలయం, మహంకాళి దేవాలయం, పంచ్బాయి లావా చౌరస్తా, జియాగూడ మెయిన్ రోడ్డు, భీమ్నగర్ చౌరస్తా, జియాగూడ 2బీహెచ్కె కాలనీ మీదుగా సంజయ్ నగర్ వరకూ కొనసాగింది. సంజయ్ నగర్లో బహిరంగ సభ నిర్వహించారు. రోడ్ షోలో భాగంగా బీజేపీ నేతలు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అడుగడుగునా రాజ్నాథ్సింగ్, అమర్సింగ్ రోడ్షోకు ఘనస్వాగతం లభించింది. వేలాది కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో కదిలి వస్తున్న ర్యాలీకి గుడిమల్కాపూర్, కార్వాన్, జియాగూడ ప్రాంతాలలో వాడ వాడలా ప్రజలు ప్రత్యేక స్వాగత వేదికలు ఏర్పాటుచేసి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజ్నాథ్ సింగ్ మాట్లాడుతూ అమర్సింగ్ను అత్యధిక మెజార్టీతో ఎన్నికల్లో గెలిపించి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. భాజపా కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థి టి అమర్సింగ్ మాట్లాడుతూ రజాకార్ల పార్టీ మజ్లిస్ తో కుమ్మక్కైన అధికార బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఓట్లు చీల్చి తనను ఓడిరచి మజ్లిస్ ను గెలిపించేందుకే కార్వాన్లో ఆ పార్టీ తరపున డమ్మీ అభ్యర్థులను నిలిపిందని ఆరోపించారు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ రోడ్షోను దృష్టిలో ఉంచుకొని గుడిమల్కాపూర్, టప్పాచబుత్ర, కుల్సుంపురా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించారు.

Published and printed by Vulloju Srinivas on behalf of sri veena Publications Printed at Telangana Veena Flat No: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Re-sponsible for Selection of News Under the PRB Act) Phone Number: 040 3566 8720, RNI Reg No. TELTEL/12280 Reproduction in whole or in part without written